# హిందూ దేవుళ్లంటే ఒవైసీకి చులకన

మొదటి పేజీ తురువాయి..






అందులో భాగంగా 500 ఏళ్లపాటు ఖురాన్ చదివిన ప్రదేశం మనకు రాకుండా పోతుంటే మీ గుండెల్లో బాధ లేదా? అంటూ ముస్లిం యువతను రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నారని తెలిపారు. శ్రీరామ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన రాముడి అక్షింతలను బుధవారం కరీంనగర్‌లోని చైతన్యపురిలో ఇంటింటికి పంపిణీ చేసే కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురి ఇండ్లకు వెళ్లి స్వయంగా శ్రీరాముడి అక్షింతలను అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా ఈనెల 22న అయోధ్యలో జరిగే దివ్యమైన, భవ్యమైన రామమందిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని వీక్షించడంతోపాటు ఆరోజు సాయంత్రం ప్రతి హిందువు తమ తమ ఇండ్లల్లో దీపాలు వెలిగించాలని కోరారు. ఈ సందర్భంగా అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ దేశవ్యాప్తంగా ముస్లిం మత పెద్దలు సైతం రామ మందిర నిర్మాణంపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకించిన దాఖలాల్లేవన్నారు. రాజకీయాలకు అతీతంగా రామ మందిర నిర్మాణం కోసం దేశంలోని ప్రతి ఒక్క హిందువు తమ వంతు సాయం చేసి అద్భుతమైన రామ మందిరాన్ని నిర్మించుకున్నారని స్పష్టం చేశారు. ఈనెల 22న జరగబోయే శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం కోసం ఆశతో ఎదురుచూస్తునమని చెప్పారు. ఆ విషయాన్ని జీర్ణించుకోలేని ఓవైసీ ఈ కార్యక్రమాన్ని వివాదాస్పదం చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. ముస్లిం సమాజంపై ఎంఐఎం క్రమక్రమంగా పట్టు కోల్పోతోందన్నారు. సుప్రీం కోర్టు తీర్పును కొందరు ముస్లిం మత పెద్దలు మద్దతిస్తున్నారని చెప్పారు. ఇది జీర్ణించుకోలేని ఓవైసీ ఎంఐఎం పార్టీ స్వలాభం కోసం యువతను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణ కార్యక్రమం బీజేపీకి సంబంధించినది కాదనే విషయాన్ని ఓవైసీ గుర్తుంచుకోవాలన్నారు. దేశ అత్యున్నత న్యాయ స్థానం తీర్పును వ్యతిరేకించేలా ఒవైసీ వ్యాఖ్యానించడం సిగ్గు చేటన్నారు. ఎంఎఐఎం నేతలకు కోర్టులు, చట్టాలు, దేశం, దేశభక్తులు, హిందూ సమాజం, హిందూ దేవుళ్లంటే గౌరవం లేదన్నారు. చులకన భావంతో చూసే దుర్మార్గమైన పార్టీ. ఎంఐఎం వంటి పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఓవైసీ వ్యాఖ్యలను ఎవరూ పట్టించుకోవద్దు అని కోరారు. బీజేపీ ప్రభుత్వం మసీదులను లాక్కోవచ్చంటూ ఓవైసీ వ్యాఖ్యానించడాన్ని బండి సంజయ్ ఖండించారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్ని మసీదులను లాక్కుందో, కూల్చిందో ఓవైసీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణ సమాజం కావాలి

మొదటి పేజీ తురువాయి..

కాంగ్రెస్ ప్రభుత్వం స్వేత పత్రం అంటూ ప్రకటించింది. బిఆర్ఎస్ పార్టీ స్వేద పత్రం అంటూ 10 ఏళ్ల తెలంగాణను భ్రష్టుపట్టించిన బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అతలాకుతలం చేసిందని, అన్నపు రాసులు ఒకచోట.. ఆకలిదప్పులు మరోకచోట.. తెలంగాణలో కేంద్రీకృతమై ఉన్నాయని, జగన్ తన లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. తెలంగాణ వనరులను కుల్లగొట్టిన గత పాలకులు దొరతనాన్ని పునర్మించి కూలీల, పేద రైతుల, మధ్యతరగతి, ఉద్యోగ, కార్మిక వర్గాలను కకవికలం చేసారని, ఆర్థిక అభివృద్ధి అంటూ అంకెలగారడి చూపిన పాలకులు తాము తెలంగాణ ఉద్యమ ప్రాంతంలో మళ్లి భూస్వామ్య, పెత్తందారి గడీల నిర్మాణానికి పునాదులు వేసారని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట దోపిడి, మిషన్ భగీరథ పైపుల ద్వారా అవినీతి, మెడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో కొట్లాది రూపాయల దుర్వినియోగం ఇలా అన్ని రంగాలలో ప్రజలను వంచించారని జగన్ తన లేఖలో ఆరోపించారు. ప్రభుత్వాలు ఇచ్చే స్వేత పత్రాలు అవినీతి ధనాన్ని గురించి వివరించే అవకాశం లేదు. స్వేద పత్రాలు వస్తవాలను ఎప్పుడు వెల్లడించవు.. అందువల్ల రాష్ట్ర ప్రజలకు వాస్తవాలను తెలియపర్చండి అంటూ మావోయిస్టు నేత జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు. కేసిఆర్‌కు అన్ని ఆస్తులు ఎక్కడివి..? హరీష్‌రావు ఏ శ్రమతో వేలకొట్ల ఆసామి అయ్యాడు.. ? కేటిఆర్, కవిత, సంతోష్‌రావుల ఆర్థిక స్థితిగతులపై వాస్తవాలు ఏంటి అంటూ జగన్ తన లేఖలో వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మేఘా కృష్ణారెడ్డి మీదుగా కేసిఆర్ కుటుంబం పొందిన పర్సంటేజీల, వివరాలు ఏంటి అంటూ జగన్ తన లేఖలో ప్రశ్నించారు. రాష్ట్ర నూతన సెక్రటరియేట్, కలక్టరేట్లు, స్మూతిచిహ్నాం, అంబేద్కర్ విగ్రహం, వరంగల్ ఆసుపత్రిల ద్వారా చేతులు మారి కేసిఆర్ కుటుంబానికి చేరిన మెుత్తం ఎన్ని లక్షల కోట్లు అంటూ జగన్ తన లేఖలో ప్రశ్నించారు. ప్రజాకంటక, నయిం ముఠా ఎన్‌కౌంటర్ అనంతరం అప్పటి తెలంగాణ ఫ్రభుత్వం జప్తు చేసిన 4-5వేల కోట్ల నగదు మెుత్తం ఎవరికి చేరింది...? ఇవన్ని స్వేత పత్రాల పరిధికి రావా..? అంటూ మావోయిస్టు నేత జగన్ తన లేఖలో సూటిగా ప్రశ్నించారు. ఈ ప్రజాధనాన్ని తిన్న కేసిఆర్ కుటుంబాన్ని ఏ ప్రజాకోర్టులో పాలకులు రేపు శిక్షించగలరు..? కేటిఆర్ జన్వాడ ఫాంహౌస్, కేసిఆర్ ఎర్రబెల్లి ఫాంహౌస్, కవిత మూడు కోట్ల రూపాయల చేతి గడియారం, సంతోష్‌రావు గ్రీడ్ స్కీం బండారం, 11వందల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన వరంగల్ ఆసుపత్రి మూడున్నర వేల కోట్ల వ్యయం పెరిగిన నోరు మెుదపని బానిస నాయకులను ఏ ప్రజల్లో నిలదీయాలి..? స్వేత పత్రాలు బయటపెట్టిన పాలకులు కేసిఆర్ అక్రమ ఆస్తుల మీద స్వేత పత్రం విడుదల చేసే ధైర్యం చేయగలరా..? అంటూ మావోయిస్టు నేత జగన్ కా ంగ్రెస్ ప్రభుత్వాన్ని తన లేఖలో సూటిగా ప్రశ్నించింది. ఎన్నిన్ని వేల కొట్ల రూపాయలు, ఎంతంత అవినీతికి పాల్పడి రాష్ట్ర ప్రజలకు అందనంత ఎత్తుఎదిగి కన్నుమిన్ను కానని అహంకారంతో ప్రజల



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

పత్రికా ప్రకటన — తేది: 3-1-2024.

"ప్రజాస్వామిక తెలంగాణ" పునర్నిర్మాణానికై ఉద్యమిద్దాం
తెలంగాణ ప్రాంతంలో - ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పండి!
UAPA కేసులను రద్దు చేయండి! NIA దాడులను ఆపండి!
ఎన్ కౌంటర్లు లేని తెలంగాణ సమాజం కావాలి
సీపీఐ (మావోయిస్టు)పై, అనుబంధ ప్రజాసంఘాలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయండి
"ప్రజా పాలన"కార్యక్రమంలో-కాంగ్రెసు ప్రభుత్వాన్ని నిలదీయండి, ప్రశ్నించండి
కేసీఆర్ కుటుంబం అవినీతిపై వెంటనే విచారణ కమిటీని ఏర్పాటు చేయండి

జగన్,
అధికార ప్రతినిధి.

ఆసు_లను కుల్లగొట్టిన కేసిఆర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రజల ముందు దోషులుగా నిలబెట్టి శిక్షించండి అంటూ మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 10ఏళ్లలో జరిగిన అవినీతి అక్రమాలపై తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విచారణకు డిమాండ్ చేయాలని, కేసిఆర్ కుటుంబంపై అవినీతిని వెలికితీయడానికి విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజాస్వామ్యపాలనను అమలు చేస్తామని ఇప్పటికి పలుమార్లు ప్రకటించారు. ఆచారణలో ప్రజాస్వామ్యాన్ని అమలు చేయాలి, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసేవిధంగా ప్రజలందరూ డిమాండ్ చేయాలని ప్రస్తుతం జరుగుతున్న "ప్రజాపాలన" కార్యక్రమాలలో ప్రజలు నిలదీయాలని జగన్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణ సమాజాన్ని ప్రజలు ఏర్పరచుకోవాలని, తెలంగాణ ప్రాంతంలో ప్రజాస్వామిక వాతవారణాన్ని నిలకొల్పుకోవాలని జగన్ తన లేఖలో ప్రజలకు విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో సిపిఐ (మావోయిస్టు) అనుబంధ ప్రజాసంఘాలపై ఉన్న నిషేదాన్ని ఎత్తివేయాలని జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు.

## దేశంలో అగ్రగామి సంస్థగా
# సింగరేణిని నిలుపుతాం



మొదటి పేజీ తురువాయి..

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశం మేరకు సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోనూ దేశంలో అగ్రగామిగా సంస్థగా నిలపడానికి కృషి చేస్తామని, కొత్త గనులను ప్రారంభించుకోవడంతోపాటు థర్మల్, సోలార్ విద్యుత్‌ను మరింత విస్తరింపజేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలన్నింటికి గరిష్ట విద్యుత్ వినియోగం ఉన్న సమయంలో కూడా ఏ మాత్రం బొగ్గు కొరత లేకుండా సరఫరా చేయడానికి సంసిద్ధమై ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక దిశా నిర్దేశం మేరకు కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేయనున్నామని, అలాగే రక్షణ పట్ల మరింత శ్రద్ధ వహిస్తూ ఖర్చుకు వెనుకాడకుండా చర్యలు తీసుకోనున్నామని బలరాం తెలిపారు. సింగరేణి సంస్థ అభివృద్ధితోపాటు సమీపల గ్రామాల అభివృద్ధిని కూడా ప్రాధాన్యత గల అంశంగా పరిగణిస్తూ సామాజిక బాధ్యత కార్యక్రమాలను విస్తృత పరిచినట్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం ఖాళీ పోస్టులను వెంటనే గుర్తించి ఖాళీలను భర్తీ చేస్తామని అన్నారు. సింగరేణి ఈ ఏడాదికి నిర్దేశించుకున్న 700లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించాలంటే ఉత్పాదకతను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యానికి సహకరించాలని కోరారు.

**బలరాంకు అభినందనల వెల్లువ...** బుధవారం సింగరేణి భవన్‌లో సిఅండ్ఎండిగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.బలరాంకు అభినందనలు వెల్లువెత్తాయి. సింగరేణి మాజీ డైరెక్టర్ ఫైనాన్స్, పర్సనల్ పవిత్రన్ కుమార్ ఐఆర్ఎస్, ఉత్తరప్రదేశ్‌క్యాడర్ ఐఎఎస్ అధికారి శ్రీనివాస్, సెంట్రల్ కోల్ ఫీల్డ్స్ చైర్మన్, కోలిండియా డైరెక్టర్ టెక్నికల్ బి.వీరారెడ్డి, సింగరేణి డైరెక్టర్లు ఎన్‌వికె శ్రీనివాస్ (ఆపరేషన్స్), జి.వెంకటేశ్వర రెడ్డి (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఈడి కోల్‌మూవ్‌మెంట్ జె.అల్విన్, జిఎం కో ఆర్డినేషన్ ఎం.సురేష్, జిఎం సేఫ్టీ గురవయ్య, సింగరేణి అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్‌వి.రాజశేఖర్ రావు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో
# చదువుకుని పైకి ఎదగాలి

మొదటి పేజీ తురువాయి..

**- జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్**

విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన బోజనం అందించే విధంగా ఏజెన్సీలు పనిచేయాలని వారిని నాణ్యతతో కూడిన భోజనం పెట్టేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చూడాలన్నారు. విద్యార్థులు పాఠశాల నుండి ఇంటికి వెళ్లిన తరువాత కొంత సమయం చదువుకోవాలన్నారు. జీవితంలో నిర్థేశించుకున్న లక్ష్యాల సాధనకోసం చిత్తశుద్దితో కృషిచేయాలన్నారు. కలెక్టర్ వెంట ఎంపిపి కొండ శంకర్, సర్పంచ్ చెన్నవేన సదానందం, ఎంఇవో దాసరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణారావు

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో బుధవారం రోజున ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఆరు గ్యారంటీల పథకాన్ని ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తాం అని అన్నారు. అలాగే ప్రజా పాలన కార్యక్రమం జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామంలో బుదవారం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్యాం ప్రసాద్‌లాల్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. దరఖాస్తుల గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ ఆఫీసర్ రంగారెడ్డి, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, ఎంపీడీవో వేణు గోపాలరావు, ఎమ్మార్వో బషారుద్దీన్, ఎంపీఓ కిరణ్, ఏవో ప్రత్యూష, కుమ్మరికుంట గ్రామ సర్పంచ్ మేచినేని సంతోష్‌రావు, కోనరావుపేట సర్పంచ్ కూసుకుంట్ల రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కొత్త మల్లేష్, ఎంపిటిసి తమ్ముడవేణి మల్లేశం, ఈర్ల స్వామి, ఒరుగంటి రవీందర్రావు, ఆర్ఐలు సంపత్, సదయ్య, పంచాయతీ కార్యదర్శి అంజలి దరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట లక్ష్మీ, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీ లపై అపోహలు అవసరం లేదు

**- ఎమ్మెల్యే చింతకుంట**

ఎలిగేడు,ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ లపై అపోహలు అవసరం లేదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. బుధవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయి అన్నారు. మహాలక్ష్మీ రైతు భరోసా గృహజ్యోతి ఇందిరమ్మ ఇల్లు చేయూత పథకాలలో అవినీతి పైరవులకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా అమలు చేస్తామన్నారు. రైతు బంధు పథకంపై కొందరు అపోహలు సృష్టిస్తున్నారని ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ఈ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసివేదయం లేదని లేదని భరోసా ఇచ్చారు. ఆర్డీవో మదన్మో హన్, జెడ్పిటిసి స్వరూప ప్రకాష్‌రావు, సర్పంచ్ శ్వేత సంతోష్



రావు, ఉపసర్పంచి వంగ అజయ్‌లతో పాటు అధికారులు డిపిఓ చంద్రమౌళి, పాల్గొన్నారు.

# గర్భిణీ గోమాతను హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆందోళన

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలో గర్భిణీ గోమాతను కిరాతకంగా హతమార్చిన దుండగులను శిక్షించాలని బుధవారం స్థానిక బిజెపి శ్రేణులు కరీంనగర్ - వరంగల్ ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల కుమార్ తన గర్భిణీ గోవును ఇంటిముందు కట్టి వేసుకుంటే మంగళవారం అర్ధరాత్రి గ్రామానికి చెందిన కొందరు దుండగులు గోవును అక్రమంగా దొంగలించి హతమార్చారన్నారు. గర్భిణీ గోవును హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని భార తీయ జనత పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లె పవన్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, సొల్లు అజయ్ వర్మ, జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగ జైపాల్, ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్, ఉపాధ్యక్షులు పెసరి అర్జున్, జానపట్ల రాజిరెడ్డి, సుధగోని శ్రీనివాస్, ఓబిసి మోర్చా గౌరవేని శ్రీనివాస్, ఎస్‌టి మోర్చా బిజిలి సారయ్య, గోరక్ష గిరిదల్ లాల్, సీనియర్ నాయకులు దొంగల సందీప్, రాములు, నూనె కొండాల్ రెడ్డి, శివారెడ్డి, కాటం సమ్మిరెడ్డి, బడగు రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని 25వవార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరగా, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్జి జువ్వాడి నర్సింగరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, నాయకులు నయీం, రంజిత్‌లతో పాటూ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కడుపునొప్పి భరించలేక యువకుని మృతి.

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన కోమటి శివసాయి వయస్సు 23 అనునతడు సెల్‌ఫోన్ రిపేర్ పనిచేస్తూ ఉండేవాడని గత కొద్ది రోజుల నుండి కడుపు కొప్పితో బాదపడుతూ ఆర్ఎంపీ డాక్టర్ వద్ద చూపించిన కూడా నయం కాకపోవడంతో జీవితం పై విరక్తి చెంది జనవరి ఒకటి నాడు ఎల్ ఎం డీ డ్యాం కట్టమీద ఏదో తెలియని పురుగుల మందు తాగినాని శివసాయి తన బావ అయిన అడిచర్ల నరేష్ కు ఫోన్ చేసి చెప్పగా వెంటనే 108 వాహనంలో చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడి వైద్యులు మెరుగై వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 9 గంటలకు మరణించినట్లు వైద్యులు తెలిపారు. నా కుమారుడు శివ సాయి మరణం పై ఎలాంటి అనుమానం లేదని మృతుని తండ్రి కోమటి కొంరయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ ఎం డి ఎస్సై బెల్లం చేరాలు తెలిపారు.

# విద్యార్థులు సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



సమాజానికి దూరంగా విసిరివేయబడ్డ పిల్లలకు విద్యను అందించేందుకు అప్పుడున్న బ్రాహ్మణీయ సమాజాన్ని ఎదుర్కొని విద్యను అందించిన సావిత్రిబాయి పూలేను ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలని నర్సాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే 193 వ జయంతిని బహుజన్ సమాజ్ పార్టీ నాయకుడు కల్వల సతీస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేశారు. డాక్టర్ అంబేద్కర్ సంఘం నర్సాపూర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంబేద్కర్ సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# బింగి వెంకటేష్‌కు సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన బింగి వెంకటేష్‌ను కోరుట్ల బీజేవైయం పక్షాన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22వార్డు కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ మాడవేని నరేష్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుకై పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంటం ఉదయ్, చెట్లపల్లి సాగర్, రాజశేఖర్, శ్రీనివాస్, శివ, సంతోష్, సాయి, వెంకటసాయి, ప్రశాంత్, అజయ్, శేఖర్, నవీన్, నరేష్‌లు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్తాం

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర చదువుల తల్లి సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సావిత్రి బాయి మహిళల హక్కుల కోసం, బాలికల విద్యా వికాసం కోసం, సమ సమాజ స్థాపనకు చేసిన కృషి మనందరికి ఆదర్శం అని, మహిళా సాధికారత దిశగా వారి సేవలు చిరస్మరణీయం ఆయన అన్నారు. స్త్రీ అభ్యుదయవాది, అణగారిన వర్గాలకు అండగా నిలబడిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘనంగా స్థానిక నాయకులతో కలిసి కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కందుల అశోక్, మేకల సమ్మయ్య, జంగం కొమురయ్య, మామిడిశెట్టి శంకరయ్య, జిగురు రాజేందర్, అమ్ముల శంకర్, తుమ్మల రమేష్, మాకోటి సదయ్య, బండారి చంద్రయ్య, జంగం రాజకొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన జువ్వాడి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**
మండలంలోని చిన్నమెట్‌పల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సెంటర్లను కోరుట్ల కాంగ్రెస్ నియోజవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణ 6తేది వరకు కొనసాగుతుందని అనుకోకండి ఇచ్చిన అరు గ్యారెంటీలు నిరంతర ప్రక్రియగా కోనసాగుతుందని జువ్వాడి నర్సింగరావు అన్నారు. దరఖాస్తుల ఫామ్‌ల స్వీకరణ సెంటర్ల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొంతం రాజాం, మాదాపూర్ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, కల్లూర్ ఎంపీటీసీ చిట్నేని లతరమేష్, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ సత్యంరావు, సర్పంచులు తోట శారద లింగారెడ్డి, నూతిపెల్లి గంగరాజు, మాజీ సర్పంచ్ బొల్లె నర్సయ్య, మాజీ ఉపసర్పంచు విఠల రవిందర్, కాంగ్రెస్, నాయకులు అర్మూరి గంగాధర్, రహీం, శేకర్, అనంతరెడ్డి, లక్పతిరెడ్డి, రాజనర్సయ్య, సత్యం, అధికారులు ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ నీరజ, అంగన్‌వాడి సూవర్‌వైజర్ సమీనా సుల్తాని, కార్యదర్శులు, రామకృష్ణ, నరేష్, శ్రీనివాస్, హకీమ్, ప్రశాంత్, ప్రజాపాలన సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణారావు

**జూలపల్లి, ప్రభాతవార్త :**



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో బుధవారం రోజున ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఆరు గ్యారంటీల పథకాన్ని ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తాం అని అన్నారు. అలాగే ప్రజా పాలన కార్యక్రమం జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామంలో బుదవారం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్యాం ప్రసాద్‌లాల్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. దరఖాస్తుల గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ ఆఫీసర్ రంగారెడ్డి, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, ఎంపీడీవో వేణు గోపాలరావు, ఎమ్మార్వో బషారుద్దీన్, ఎంపీఓ కిరణ్, ఏవో ప్రత్యూష, కుమ్మరికుంట గ్రామ సర్పంచ్ మేచినేని సంతోష్‌రావు, కోనరావుపేట సర్పంచ్ కూసుకుంట్ల రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కొత్త మల్లేష్, ఎంపిటిసి తమ్ముడవేణి మల్లేశం, ఈర్ల స్వామి, ఒరుగంటి రవీందర్రావు, ఆర్ఐలు సంపత్, సదయ్య, పంచాయతీ కార్యదర్శి అంజలి దరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట లక్ష్మి, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీ లపై అపోహలు అవసరం లేదు

**- ఎమ్మెల్యే చింతకుంట**

**ఎలిగేడు, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ లపై అపోహలు అవసరం లేదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. బుధవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయి అన్నారు. మహాలక్ష్మీ రైతు భరోసా గృహజ్యోతి ఇందిరమ్మ ఇల్లు చేయూత పథకాలలో అవినీతి పైరవులకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా అమలు చేస్తామన్నారు. రైతు బంధు పథకంపై కొందరు అపోహలు సృష్టిస్తున్నారని ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ఈ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసివేదయం లేదని లేదని భరోసా ఇచ్చారు. ఆర్డీవో మదన్మోహన్, జెడ్పిటిసి



స్వరూప ప్రకాష్‌రావు, సర్పంచ్ శ్వేత సంతోష్ రావు, ఉపసర్పంచి వంగ అజయ్‌లతో పాటు అధికారులు డిపిఓ చంద్రమౌళి, పాల్గొన్నారు.

# గర్భిణీ గోమాతను హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆందోళన

**శంకరపట్నం, ప్రభాత వార్త:**



శంకరపట్నం మండలంలో గర్భిణీ గోమాతను కిరాతకంగా హతమార్చిన దుండగులను శిక్షించాలని బుధవారం స్థానిక బిజెపి శ్రేణులు కరీంనగర్ – వరంగల్ ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల కుమార్ తన గర్భిణీ గోవును ఇంటిముందు కట్టి వేసుకుంటే మంగళవారం అర్ధరాత్రి గ్రామానికి చెందిన కొందరు దుండగులు గోవును అక్రమంగా దొంగలించి హతమార్చా రన్నారు. గర్భిణీ గోవును హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని భార తీయ జనత పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లె పవన్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, సొల్లు అజయ్ వర్మ, జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగ జైపాల్, ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్, ఉపాధ్యక్షులు పెసరి అర్జున్, జానపట్ల రాజిరెడ్డి, సుధగోని శ్రీనివాస్, ఓబిసి మోర్చా గౌరవేని శ్రీనివాస్, ఎస్‌టి మోర్చా బిజిలి సారయ్య, గోరక్ష గిరిదల్ లాల్, సీనియర్ నాయకులు దొంగల సందీప్, రాములు, నూనె కొండాల్ రెడ్డి, శివారెడ్డి, కాటం సమ్మిరెడ్డి, బడగు రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ లగిశెట్టి భూపతి కోరారు. బుధవారం గంభీరావుపేట మండలం నర్మాల, దేశాయిపేట, కోళ్ళమద్ది, శ్రీగాధ గ్రామాలలో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించారు. అర్హులైన ప్రతీ ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు వివిధ గ్రామాలకు చెందిన గ్రామస్థులు గ్రామాలలో ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ రాజశేఖర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎడబోయిన రాజు, కుడెల్లి చంద్రకళ, కేశవరావు, కత్తుల బాబులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ధర్మారం బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ నాగిరెడ్డి సుభాష్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని ధర్మారం బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ నాగిరెడ్డి సుభాష్‌రెడ్డి జవ్వాడి భవన్‌లో జవ్వాడి నర్సింగరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోరుట్ల కాంగ్రెస్ నియోజవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పార్టీ కండువాను కప్పి సుభాష్‌రెడ్డిని పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ



సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి జువ్వాడి నర్సింగరావుతోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొంతం రాజాం, మాదాపూర్ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, కల్లూర్ ఎంపీటీసీ చిట్నేని లతరమేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ పడాల లచ్చయ్య, యూత్ ప్రధాన కార్యదర్శి సుద్దు సురేంధర్, రంజిత్ రెడ్డి, ఇబ్రహీం, గణేష్, పట్టణ ఉపాధ్యాక్షుడు నయీం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్లొన్నారు.

## విద్యార్థులు సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలి

**ఎలిగేడు, ప్రభాతవార్త :**



సమాజానికి దూరంగా విసిరివేయబడ్డ పిల్లలకు విద్యను అందించేందుకు అప్పుడున్న బ్రాహ్మణీయ సమాజాన్ని ఎదుర్కొని విద్యను అందించిన సావిత్రిబాయి పూలేను ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలని నర్సాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే 193 వ జయంతిని బహుజన్ సమాజ్ పార్టీ నాయకుడు కల్వల సతీస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేశారు. డాక్టర్ అంబేద్కర్ సంఘం నర్సాపూర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంబేద్కర్ సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# బుగ్గారం గత పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

**హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**
**జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన విడిసి**

**బుగ్గారం,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీలో పని చేసిన గత పంచాయతీ కార్యదర్శి మహబూబ్ పాషాను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఉత్వర్వులు జారీ చేశారు.బుధవారం సాయంత్రం బుగ్గారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విడిసి కార్యవర్గం,సభ్యులు,గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు ఇతర ఉన్నతాధికారులకు,ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.జిపిలో నిధుల దుర్వినియోగం కావడం,రికార్డులు అధికారులకు అందజేయకపోవడం,షోకాజ్ నోటీసులకు తగు సంజాయిషీ ఇవ్వక పోవడం కారణంగా గత పంచాయతీ కార్యదర్శి మహబూబ్ పాషాను ప్రస్తుత జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మంగళవారం సస్పెండ్ చేయడం జరిగిందని ఉద్యమకారుడైన విడిసి కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి వివరించారు.అలాగే జిపిలో భారీగా నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ సర్పంచ్ మూల సుమలత,ఇద్దరు ఉప సర్పంచ్‌లను ప్రస్తుత పంచాయతీ కార్యదర్శిని, బాధ్యులైన ఇతరులపై కూడా తక్షణమే చట్టపరమైన,శాఖపరమైన చర్యలు తీసుకోవాలని చుక్క గంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు.గత నాలుగు సంవత్సరాలుగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై,అవినీతికి పాల్పడి దుర్వినియోగాన్ని కప్పిపుచ్చే ప్రయత్నాలు చేసిన అధికారులపై,దొంగ రికార్డులు సృష్టించిన వారిపై,ఇందుకు సహకరించిన పాలకవర్గంపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.దుర్వినియోగం అయిన మొత్తం సొమ్ము రికవరీ చేయాలని ఆయన జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేకంగా కోరారు.ఈ విలేకరుల సమావేశంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఉపాధ్యాక్షులు సుంకం ప్రశాంత్,ప్రధాన కార్యదర్శి పెద్దనవేని రాజేంధర్,కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న,విడిసి ప్రతినిధులు కళ్లెం నగేష్, అహ్మద్,కొడిమ్యాల రాజన్న,మాజీ ఎంపిటిసి నగునూరి చిన్న రామాగౌడ్,కళ్లెం హన్మంతు, భారతపు గంగాధర్,చుక్క విశాల్,చుక్క రాజన్న, మామిడి హన్మండ్లు,లక్ష్మికాంతం,గొడిశెల శంకర్, రాగిల్ల లచ్చన్న,గంగన్న,రంగన్న,అబ్బుల్ల తదితరులు పాల్గొన్నారు.

# టిబిసి జెఎసి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



పూలే 193వ జయంతి వేడుకలు టీబీసి జెఎసి జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధ వారం జిల్లా కేంద్రంలోని నేతాజీ వృత్తి విద్యా కళాశాల సమావేశ మందిరంలో టిబిసి జెఎసి రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి సంఘ ప్రతినిధులు నివాళుల ర్పించారు. సామాజిక సంఘ సేవకురాలు,భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి అనంతరం హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ పీడిత ప్రజకు,మహిళలకు విద్య నేర్పడం కోసం అహర్నిశలు పాటుపడిన మహోన్నతురాలు సావిత్రిబాయి పూలే అని కొని యాడారు. అనంతరం పదిమంది నిరుపేదలకు దుప్పట్లు, స్వెటర్లు హరి అశోక్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో టీంబిసి జెఎసి రాష్ట్రప్రధాన కార్యదర్శి బండారి విజయ్, ఉపాధ్యాక్షుడు,నేతాజీ కాలేజి కరెస్పాండెంట్ సింగం భాస్కర్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి శివప్రసాద్,ప్రిన్సిపల్ బి.గంగాధర్, టిబిసి మహిళా జెఎసి జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,ఉమ్మడి జిల్లా విద్యార్థి జెఎసి అధ్యక్షుడు ధోనూరి భూమాచారి,అధ్యాపకులు, శ్రీనివాస్,వెంకటేశ్వర్లు,విద్యార్థులు పాల్గొన్నారు

# పింఛన్ నామినీలుగా ఉద్యోగినుల పిల్లలు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
భర్త నుంచి వేరుగా ఉండే మహిళా ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం కొత్త వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ తెలిపారు.ఈ ఉత్తర్వులు మేరకు కుటుంబ ఫించన్ కోసం నామినీలుగా ఇకపై తన పిల్లలను పేర్కొనవచ్చని తెలిపిందని వివరించారు.కేంద్ర సివిల్ సర్వీసెస్ (ఫించన్) నిబంధనలు-2021 లోని 50వ క్లాజు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగి లేదా రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి లేదా ఫించన్ దారు మరణించినప్పుడు ఆ వ్యక్తి జీవిత భాగస్వామికి కుటుంబ ఫించన్‌కు అనర్హులైనప్పుడు లేదా చనిపోయినప్పుడు కుటుంబ ఫించన్ ఇతర సభ్యులకు అందుతుందని వివరించింది.అయితే తాజాగా ఈ నిబంధనలు మారుస్తూ మహిళా ఉద్యోగులు కుటుంబ ఫించన్‌కు నామినీలుగా భర్త కంటే ముందుగా సంతానాన్ని పేర్కొనేందుకు వీలు కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు కేంద్ర ఫించన్లు,ఫించన్ దారుల సంక్షేమ విభాగం పేర్కొంది.తాజా సవరణ మేరకు మహిళా ప్రభుత్వ ఉద్యోగి విడాకుల పిటిషన్,గృహహింస కేసు,మహిళా రక్షణ చట్టం కింద కేసులను దాఖలు చేసిన అన్ని సందర్భాల్లో ఆమె భర్త కంటే ముందు అర్హత ఉన్న బిడ్డకు కుటుంబ పెన్షన్‌ను పంపిణీ చేయడానికి అనుమతిస్తుందని తాజా నిబంధనలు,సవరణ వివరాలను హరి అశోక్‌కుమార్ తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**బుగ్గారం,ప్రభాతవార్త :**
సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సందీప్ సూచించారు. బుధవారం బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీసుల ఆధ్వ ర్యంలో సైబర్ నేరాలపై విద్యా ర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లా డుతూ సోషల్ మీడియాను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని



వాడేటప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించారు.సైబర్ నేరాలపై నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు ఇతరులకు అవగాహన కల్పిం చాలన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాలని కోరారు.ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలపై అందరు అవగాహన పెంచుకో వాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు మోహన్‌రెడ్డి ఉపాధ్యా యులు రవిప్రసాద్, లచ్చయ్య, సత్యనారా యణ, అశోక్,రత్నం,వేణు రిమ్మ హసన్, కృష్ణవేణి, జయప్రద,సిఆర్‌పి పురుషోత్తం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కిడ్నీ నొప్పి భరించలేక యువకుని ఆత్మహత్య

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన కన్నూరి రామకృష్ణ గత కొంత కాలంగా కిడ్నీ లో రాళ్లు రావడంతో చికిత్స చేయించుకొని మందులు వాడుతున్న కూడా నొప్పి తగ్గక ఈ నెల రెండున ఇంటిదగ్గర కిడ్నీ నొప్పి భరించలేక జీవితంపై విరక్తి చెంది గడ్డి మందుతాగారు.గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స గురించి హాస్పిటల్ చేర్చగా అదే రోజు చికిత్స పొందుతూ మరణించారు. మృతుని కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.



# జగిత్యాల వార్త

## యశ్వంతరావుపేటలో ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణ

**బుగ్గారం,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంత్‌రావుపేట గ్రామంలో బుధవారం రోజున ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుగ్గారం తహశీల్దార్ మాజీద్ ఆధ్వర్యంలో ధరఖాస్తులు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుపు రేషన్‌కార్డు ఉన్న వారు ప్రతి ఒక్కరు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వ సిబ్బంది అందుబాటులో ఉండి ధరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోల రాజు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేముల సుభాష్,గ్రామ శాఖ అధ్యక్షుడు గుగ్గిళ్ల చెంద్రయ్య, వెంకట్,సమిత్,రత్నయ్య,బక్కన్న,మల్లారెడ్డి,రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన వేముల సుభాష్

**బుగ్గారం,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంత్‌రావుపేట గ్రామంకు చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు కోమళ్ల కాంతయ్య భార్య రాజమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బుగ్గారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుగ్గిళ్ల చెంద్రయ్య, వెంకట్,సమిత్, రత్నయ్య, బక్కన్న,మల్లారెడ్డి,రఫీక్,తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**
తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రి బాయ్ పూలే జన్మదిన వేడులను ఉల్లెంగు ఏకానందం ట్రస్ట్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రి భాయ్ పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణి చేశారు.అనంతరం 10 తరగతివిద్యార్దులు పరీక్ష ప్యాడ్‌లు,పెన్నులు,పెన్సిల్స్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడి అంజయ్య,ఉప సర్పంచ్ అనిల్,ఉపాద్యాయులు విద్యార్దులు పాల్గోన్నారు.



# సైబర్ నేరాల,సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




సైబర్ నేరాలు,సైబర్ భద్రతపై అవగాహన గురించి ప్రతినెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగృక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహణ జరిగింది.జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై అవగాహన గురించి ప్రతినెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగృక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి, సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యం అని సైబర్ సెల్ డిఎస్పీ డి.వి.రంగారెడ్డి అన్నారు.అందులో భాగంగా విద్యార్థులకు,యువతకు,ప్రజలకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ జాగృక్త దివాస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రతతో పాటు సైబర్ నేరాలపై అవగాహన,నివారణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుత కాలంలో వాట్స్ అప్,ఫేస్‌బుక్,ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు. కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి. ఈ యొక్క కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగితా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది.ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.

## జడ్పిహెచ్ఎస్‌లో గణిత మేళా

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ జడ్పిహెచ్ఎస్‌లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా గణిత మేళాను బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల హెడ్మాస్టర్ ఐరుగురాళ్ల ఓదెలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణితానికి సంబంధించి పలు ప్రదర్శలను ఇచ్చారు. కార్యక్రమానికి గ్రామ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ చక్రపాణి, పాఠశాల పోషకులు అశోక్, ఉపాధ్యాయులు శ్రీధర్ రావు, మహిపాల్ రెడ్డి, రాజయ్య, రజిత, రాంరెడ్డి, రాజ్‌కుమార్ తదితరులున్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శిగా గట్టు తిరుపతి గౌడ్ నియామకం

శంకరపట్నం, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శిగా కాచాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గట్టు తిరుపతి గౌడ్ ని జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మానకొండూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా గట్టు తిరుపతికి గౌడ్‌కి నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న కృషిని గుర్తించి తిరుపతి గౌడ్‌ని ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. తిరుపతి గౌడ్ మాట్లాడుతూ.... నాపై నమ్మకంతో జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, టిపిసిసి మెంబర్ మాజీ జడ్‌పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షులు నాంపల్లి తిరుపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగంపల్లి మల్లారెడ్డి, కేశవపట్నం గ్రామశాఖ అధ్యక్షుడు మొలంగూర్ సదానందం, కాచాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర శ్రీధర్ గౌడ్, దుర్గం తిరుపతి, జనగం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రజాపాలన దరఖాస్తుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తులను బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఇంటింటా పంపిణీ చేశారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు మండల కేంద్రంలోని అంగన్‌వాడి టీచర్లు, ఆశావర్కర్లు, మహిళా సంఘ సీఏలతో పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి వారికి దరఖాస్తులను అందచేశారు. ప్రతీ ఇంటా దరఖాస్తులను అందచేయాలని కోరారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతీ ఇంటా ప్రజాపాలన దరఖాస్తులను అందచేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బందితో పాటు అంగన్‌వాడి టీచర్లు, ఆశావర్కర్లు, మహిళా సంఘ సీఏలు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

భారతీయ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు బుధవారం గంభీరావుపేట మండలంలోని పలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు మండల పరిధిలోని లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జయంతి వేడుకలను నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకుని పూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఆమె చేసిన సేవలను కొనియాడారు. భారతావనికి, మహిళా విద్య, అభ్యున్నతికై అహర్నిశలు కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంటి గంగారాంలతో పాటు పలువురు అధ్యాపక, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో జిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను నిర్వహించారు.



## 6 గ్యారంటీ స్కీమ్‌లో అయోమయాన్ని తొలగించాలి

మల్యాల, ప్రభాత వార్త:



ప్రభుత్వం గత నెల 28 నుండి ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీ స్కీముల దరఖాస్తుల స్వీకరణలో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని, రోజుకో ఆదేశాలు రావడం వల్ల అధికారులతో పాటు ప్రజలు అయోమయానికి గురవుతున్నారని బుధవారం మల్యాలలో జరిగిన సమావేశంలో మండల బిజెపి నాయకులు పేర్కొన్నారు. దరఖాస్తుదారులు నిర్ణీత ఫారాలను ఇస్తే సరిపోతుందని, ఆ తర్వాత వాటి జిరాక్స్ ప్రతులు ఇవ్వాలని పేర్కొనడంతో దరఖాస్తుదారులు అనేక గందరగోళానికి గురవుతున్నారన్నారు. అర్హులైన కుటుంబాలకి ముందుగా రేషన్ కార్డులను అందజేసిన తర్వాతే ఇలాంటి పథకాలను అమలు చేస్తే బాగుంటుందని, అంతేకాకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న లబ్ధిదారులకు కనీసం వారి బ్యాంక్ అకౌంట్ నెంబర్ ను కూడా తీసుకోకపోవడం విశ్వాస నీయత లేకుండా ఉందని కూడా వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, మండల అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్, బిజెవైఎం అధ్యక్షులు రాజశేఖర్, మహిళా మోర్చా అధ్యక్షులు కటకం లత, గాజుల మల్లేశం, బండారి రాజు, సంకుర్తి వేణు పాల్గొన్నారు.

## మల్యాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 193 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ యూత్ అధ్యక్షులు దొంతరవేణి శేఖర్ ఆధ్వర్యంలో యువకులు, నాయకులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

### - టెన్త్ బాలికలకు నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ...

మల్యాలలోని జడ్పి బాలికల హైస్కూల్ లో ముదిరాజ్ యూత్ అధ్యక్షులు దొంతరవేణి శేఖర్ ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు నోట్ బుక్స్ తోపాటు పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డ నర్సయ్య, కీసరి గణేష్(ఆర్మీ), గుడిసె అలంకార్, బెజ్జంకి దుర్గయ్య, మారంపల్లి లక్ష్మణ్, మునుగోరి నివాస్, త్రినాథ్, గుడిసె రవి, పనాటి మల్లేశం, గౌతం, శ్రీనివాస్, దత్తు, నక్క అనిల్, రంజిత్, అశోక్, రమేష్, వినోద్, చందు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుని పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు దశరథం రాంబాబు, అడవీ శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ డ్రైవర్ శ్యాం తల్లి దశరథం సమ్మక్క ఇటీవల మరణించింది. కాగా మృతురాలి కుటుంబ సభ్యులను ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ బుధవారం పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట లక్కారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వంజాల కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగ మోహన్ రెడ్డి, తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్, మాదాసి రాజయ్య, యూత్ అధ్యక్షులు గోడేటి హరీష్, జంగపల్లి నర్సయ్య, జంగ తిరుపతి, భూషణవేణ ఐలయ్య, నర్ర సతీష్ యాదవ్ తదితరులున్నారు.

# ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తాం

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

రుద్రంగి,ప్రభాతవార్త :



ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమ ప్రారంభోత్సవానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ఆరు గ్యారంటీలకు గ్రామస్తుల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని, అర్హులందరూ ప్రతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం వచ్చిన ఆరు రోజుల్లోనే ఆర్టీసీ ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండా 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. ఆరు గ్యారెంటీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 3070 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ఎంపీడీవో శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, సర్పంచ్ తర్రె ప్రభలత, ఎంపీటీసీ మంచె లావణ్య, తాసీల్దార్ శ్రీలత, ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ సుధాకర్, అధికారులు, నాయకులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# ఆడపిల్లల చదువు కోసం పాటుపాడిన మహిళ సావిత్రి బాయి పూలే

**జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ**





సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః

ఆడపిల్లల చదువు కోసం కృషి చేసిన చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే అని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అన్నారు. జిల్లా గ్రంథాలయంలో బుధవారం ఎస్‌టియుటిఎస్ ఉపాధ్యాయి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలలో జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ హజరయ్యారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సమజంలో రుగ్మతను రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి పూలే అని అన్నారు. ఆదర్శంగా తీసుకొని గత ప్రభుత్వంలో కెసిఆర్ విద్యరంగానికి పెద్ద పీట వేశారని అన్నారు. మన ఉరు, మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశా లలో సకల సౌకర్యాలతో కార్పొ రేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేయడం జరిగిందని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, శైలజ, పద్మజ, లక్ష్మణ్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్ మోజులో పడి విద్యార్థినీలు మోసపోవద్దు

**- మల్యాల ఎస్ఐ కుమారస్వామి**

మల్యాల, ప్రభాత వార్త:



విద్యార్థి దశలో సెల్ ఫోన్ మోజులో పడి విద్యార్థినీలు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, సెల్ ఫోన్ వాడకం వల్ల ఎదురవుతున్న దుష్పరిమానాలపై జాగ్రత్త పడాలని మల్యాల ఎస్ఐ కుమారస్వామి అన్నారు. బుధవారం మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల కళాశాలలో సెల్‌ఫోన్ నిత్యజీవితంలో సోషల్ మీడియా, పలు రకాల యాప్ లకు లోను కాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి వాటికి దూరంగా ఉండాలని, విద్యార్థినీలు సెల్‌ఫోన్ డిపిలను పెట్టకూడదని, దీని వల్ల వ్యక్తిగత సమాచారం హ్యాక్ అవుతుందని, తద్వారా పలు రకాల సమస్యలు ఉత్పన్నమవుతాయని, వాటి బారిన పడకుండా విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగానికి దూరంగా ఉంటే మంచిదని, విద్యార్థులు ఉన్నతవిద్యనభ్యసించి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా బీజేపీ నాయకులు

కోనరావుపేట,ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పిట్టల రమేష్ ఇటీవల ప్రమాదంలో మృతి చెందగా, ఆ కుటుంబానికి అండగా బీజేపీ నాయకులు నిలిచారు. బుధవారం పిట్టల రమేష్ కుటుంబాన్ని పరామర్శించి, తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు 50 కిలోల బియ్యం, బీజేపీ మండలాధ్యక్షుడు గొట్టె రామచంద్రం రూ.వేయ్యి నగదు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లారం తిరుపతి రూ.వేయ్యి నగదు,జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ రూ.వేయ్యి నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల బంగారు తెలంగాణలో బాధిత కుటుంబానికి నివాసం ఉండేందుకు గూడు కల్పించలేని బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. అందుకే కుటుంబ పాలనను తిరస్కరించి, ఇంటికి పంపించారని అన్నారు. బీజేపీ ప్రభుత్వ పాలనలోనే ఇలాంటి వారి బతుకులకు అండగా ఉండడమే కాకుండా, అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం పాలన పగ్గాలు చేపడుతుందనీ ఆశాభావం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి బీజేపీ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. వారి వెంట మాజీ సర్పంచ్ జవ్వాజి తిరుపతి,యశోధ రాజ, లచ్చిరెడ్డిలు ఉన్నారు.



## రాజన్న సిరిసిల్ల వార్త

# మాస్టర్ మైండ్ క్యాలెండర్ అవిష్కరించిన ఎస్పి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



సిరిసిల్ల పట్టణంలోని మాస్టర్ మైండ్ పాఠశాలలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా ఎస్పి కార్యాలయంలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ బుధవారం అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపల్ శ్యాం, ఉపాద్యాయలు రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రబాయి పూలే జయంతి వేడుకలు

రుద్రంగి ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయినిలను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు మహోన్నతమైన లక్ష్యసాధకురాలు సావిత్రిబాయిపూలే అని అన్నారు. దేశంలోనే అణగారిన వర్గాలకు విద్యాలయాన్ని ప్రారంభించి విద్యాబుద్దులు నేర్పిన ధీరవనిత పూలే అని ఆడపిల్లలకు విద్యనందించుటకు 1951వ సంవత్సరంలో పాఠశాల పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్‌లు తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్‌లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలో ఇటీవల మల్యాల లక్ష్మి అనే మహిళ ప్రమాదవశాత్తు మృతి చెందగా బుధవారం మండల కేంద్రంకు చెందిన సామాజిక సేవకులు గుండేటి రవితేజ, సంతోష్ లు ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు అందించి 25 కిలోల బియ్యాన్ని కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మల్యాల సతీష్, సైదుల గంగాధర్, మల్యాల సుమన్, గుడిసె అఖిల్, కొక్కుల బాపన్న, అర్చన, పల్లిరాయ నర్సయ్య, సంకుర్తి గంగన్న, తాటిపాముల శ్రీకాంత్ పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణలో విజుబుల్ పోలీసింగ్ కీలకం

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా లో శాంతి భద్రత పరిరక్షణలో విజుబుల్‌పోలీసింగ్ కీలకం అని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ గత సంవత్సరాలలో నమోదైన వివిధ రకాల నేరాలపై సంబంధించిన విషయాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన స్థితిగతులను సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లేకుండా వేగంగా నాణ్యమైన దర్యాప్తు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. కేసుల యెక్క విచారణ విషయంలో పారదర్శకంగా పని చేస్తూ బాధితులకు భరోసా కలిగే విధంగా స్పందించాలని అధికారులకు సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొంటు నూతనోత్సాహంతో ముందుకు సాగుతూ ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించాలన్నారు. శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా విజుబుల్ పోలీసింగ్ కీలకం, విజుబుల్ పోలీసింగ్‌లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారులు, పెట్రో కార్, బ్లూ కోల్ట్ సిబ్బందికి తరుచు గ్రామాలను పర్యటిస్తూ ప్రజల్లో భద్రత బావాన్ని పెంపొందించాలన్నారు. గత సంవత్సరంలో మహిళ రక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతూ అభయ అప్ బస్‌లో భరోసా, ఆపరేషన్ జ్వాల కార్యక్రమాలు పకడ్బందిగా అమలు చేయాలన్నారు. బస్‌లో భరోసా కార్యాక్రమంలో భాగంగా బస్‌లలో సిసి కేమారాలతో పాటుగా షీటీం నెంబర్ తో పోస్టర్ విజుబుల్ ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు . జిల్లాలలో మాధక ద్రవ్యాలను నిర్మూలించడమే లక్ష్యంగా ప్రతి ఒక్క అధికారి పని చేస్తూ గంజాయి రహిత జిల్లాగా మార్చలని యువత మాదక ద్రవ్యాలను బారిన పడకుండా ప్రత్యేక కార్యాచరణ రుపొందించి విద్యార్థిని విద్యార్థుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన యాంటి డ్రగ్ క్లబ్స్ పక్కగా అమలు చేసి మాదకద్రవ్యాల వల్ల కలుగు అనార్ధలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు తగు చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్డు ప్రమాదలపై లోటు విశ్లేషణ చేసిన నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పిలు ఉదయ్ రెడ్డి, నాగేంద్రచారి, రవికుమార్, సిఐలు, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న సేవలో ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని బుధవారం ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించగా, పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# జిల్లాలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలి

**- అక్రమ ఇసుక రవాణాను అరికట్టి,నిర్మాణరంగంపై అదనపు ఆర్థిక భారం తగ్గించాలి**

**- జిల్లా కలెక్టర్‌కు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విజ్ఞప్తి**



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** భవన నిర్మాణ రంగంలో ఇసుక ప్రాధాన్యతను వివరిస్తూ, ఇసుకను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు జిల్లా కేంద్రంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ భవనంలో బుధవారం జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాషా కలిసి లేఖ అందజేసి, ఇసుక కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో గతంలో నిర్వహించిన ఇసుక స్టాక్ పాయింట్‌ను సంవత్సర కాలంగా నిలిపివేయడంతో భవన నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుక అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్‌గా ఇసుక కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని, దీంతో భవన నిర్మాణాలు చేపట్టే వారిపై అదనపు ఆర్థికభారం పడుతుందని వివరించారు. గతంలో జగిత్యాలలో నిర్వహించిన ఇసుక స్టాక్ పాయింట్‌ను తిరిగి ప్రారంభిస్తే ఇసుక అక్రమ రవాణా నిలువరించడంతో పాటు, నిర్మాణ రంగానికి ప్రభుత్వపరంగా ఇసుక అందుబాటులోకి వస్తుందని తద్వారా నిర్మాణరంగంపై పడే అదనపు ఆర్థికభారం కూడా తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గతంలో ఇసుక స్టాక్‌పాయింట్ దరూర్ క్యాంపు రామాలయం సమీపంలో నిర్వహించాలని, ఆ స్థలాన్ని ప్రస్తుతం ప్రభుత్వపరంగా ఇతర అవసరాలకు వినియోగిస్తున్న నేపథ్యంలో జగిత్యాల పట్టణంలో ఇసుక స్టాక్ పాయింట్ కోసం మరోచోట స్థలాన్ని గుర్తించాలన్నారు. జగిత్యాల పట్టణంలో రాజరాజేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన అందుబాటులో ఉన్న సుమారు 5 ఎకరాల స్థలాన్ని పరిశీలించాలని అన్నారు. నిర్మాణ రంగానికి ఇసుకను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు జగిత్యాల పట్టణంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషకు విజ్ఞప్తి చేశారు.

# భారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే

**- బిఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ ఇన్‌ఛార్జి దాసరి ఉష**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అని బిఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ ఇన్‌ఛార్జి దాసరి ఉష అన్నారు. సావిత్రి బాయి పూలే 194వ జయంతి వేడుకలను పెద్దపల్లి పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దాసరి ఉష సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పులమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆడ పిల్లలు ఈ సమాజంలో ఇంతటి వివేకమైన జీవితాలు గడుపుతున్నారు అంటే దానికి కారణం ఈ మాతృమూర్తి చదువుల తల్లి సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. వమానీయులైన మహాత్మ జ్యోతి బాపూలే, సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇన్‌ఛార్జి మొలుమూరి చంద్రశేఖర్, జిల్లా మహిళా కన్వీనర్ పూరెల్ల స్వప్న గౌడ్, అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, ఉపాధ్యక్షులు నల్ల గోపాల్ యాదవ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆముదాలు అరుణ, జూలపల్లి మండల అధ్యక్షులు సీపల్లి కొమురయ్య, మండల నాయకులు బోయసాది, బీరం రవి, పల్లె ప్రశాంత్, సాతూరి రాజేశం, గాజుల రమేష్, దాసరి సతీష్ తదితరులున్నారు.

# జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రాన్ని సందర్శించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు షీల్ ఆశిష్



**జగిత్యాల బ్యూరో.ప్రభాతవార్త :** బాధిత మహిళల సంక్షేమం కోసం సఖి, పిల్లల సంక్షేమం కోసం చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వ్యవహరించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు షీల్ ఆశీష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రాన్ని జిల్లా సంక్షేమ శాఖ అధికారి డా.ఆడెపు భాస్కర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సఖి వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను బాధిత మహిళల కోసం చేపడుతున్న కార్యక్రమాలు, గ్రామ గ్రామాన చేస్తున్న అవగాహన కార్యక్రమాలపై వారితో పాటుగా సఖి కేంద్రం నిర్వాహకులు మనీలను, అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. సఖి కేంద్రం ద్వారా బాధిత మహిళల పరిస్థితులు, వారిని కౌన్సిలింగ్ చేస్తూ కుటుంబపరంగా వారిని ఒక్కటిగా చేర్చి, మంచి దిశవైపు మళ్లిస్తున్న సఖి కేంద్రం ద్వారా అందించే సేవలు ఎంతగానో తనను ఆకట్టుకున్నాయని తన సందర్శనలో వెల్లడించారు. అలాగే చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి, హరీష్‌ను బాలల సంరక్షణ కోసం జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు, వారి రక్షణ తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు షీల్ ఆశిష్ మాట్లాడుతూ జిల్లాలో బాధిత మహిళలు, బాలల సంరక్షణలో సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. కాగా ప్రస్తుత పరిస్థితుల్లో సఖికేంద్రం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లాలన్నారు. ఆయా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు డిజిటలైజేషన్ చేయాలని సూచించారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ యాస్మిన్ భాషాను కోరుట్ల నూతన ఎమ్మెల్యేగా ఇటీవల గెలుపొందిన డా.కల్వకుంట్ల సంజయ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూలమొక్కను అందజేశారు.



# సింగరేణి సిఅండ్ఎండిని కలిసిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సిఅండ్ఎండిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బలరాం నాయక్ ఐఆర్ఎస్‌ను ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ బుధవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. సింగరేణి నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్‌కు ఈ సందర్భంగా పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టియుసి ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, మేనిఫెస్టో అమలు కోసం సహకరించాలని కోరారు.



# సింగరేణి సిఅండ్ఎండిని కలిసిన సిఐటియు నాయకులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి నూతన సిఅండ్ఎండిగా బాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్‌ను సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సింగరేణి సిఅండ్ఎండికి పూలబొకే అందజేసి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. కార్మికుల కష్టాలతోపాటు సంస్థ స్థితిగతులని అంచనా ప్రకారం వేసుకుంటూ సింగరేణిని అభివృద్ధి పథంలో కొనసాగించేందుకు కార్మికుల కష్టాలను తీర్చాలని ఈ సందర్భంగా సిఅండ్ ఎండిని వారు కోరారు. కలిసిన వారిలో యూనియన్ నాయకులు తుమ్మల రాజారెడ్డి, మంద నర్సింహ రావు, భూపాల్, ఎస్.కె.గౌస్, సిహెచ్. వేణు గోపాల్ రెడ్డి, జి.సాయి కృష్ణ, సాగర్ తదితరులున్నారు.



# దరఖాస్తు దారులకు ఇబ్బందులు తలెత్తకుండా కనీస ఏర్పాట్లు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**





**కరీంనగర్, ప్రభాతవార్త:** ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు దారులకు ఇబ్బందులు కలుగకుండా కనీస ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. బుధవారం హుజురాబాద్ మండలం వెంకట్రావ్ పల్లి, సిర్సపల్లి గ్రామాలతో పాటు హుజురాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలో 14, 24 వార్డుల కొరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చే దరఖాస్తు దారుల ఇబ్బందులు తలెత్తకుండా టెంట్, మంచినీరు, కుర్చీల వంటి కనీస ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కేంద్రాలకు వచ్చే వయోవృద్ధులు, దివ్యాంగులు, మహిళల కొరకు ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేయాలని, రేషన్ కార్డు కొరకు తెల్లకాగితంపై ఇచ్చే దరఖాస్తులతో పాటు కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న రశీదులను కూడా తీసుకోవాలని, ఇప్పటికే సమర్పించిన దరఖాస్తు దారుల నుండి రేషన్ కార్డుల రశీదులను తీసుకుని దరఖాస్తులకు జతపరచాలని తెలిపారు. కేంద్రాలను నిర్వహించే గ్రామాలు, వార్డుల వారీగా దరఖాస్తుల పంపిణీ పూర్తి కావాలని, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఈనెల 6వ తేదీ వరకు కొనసాగాలని, వచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని ఆదేశించారు. దరఖాస్తు నమోదులో అవసరమైన వారికి సహాయాన్ని అందించాలని తెలిపారు. కిరాయి ఇంట్లో ఉండేవారి పేరున కరెంట్ మీటర్ ఉండదు కాబట్టి దరఖాస్తుపై కిరాయి ఇంటి దారుగా నమోదు చేయాలని సూచించారు. కేంద్రాలకు వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేంద్రం వద్ద దరఖాస్తును రాయలేని వారి కొరకు సహాయకులను ఏర్పాటు చేయాలని, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి వాతావరణంలో వస్తున్న మార్పులతో వచ్చే సీజనల్, ఇతర వ్యాధుల కొరకు ముందులను అందుబాటులో ఉంచుకొని అవసరమైన వారికి అందించాలని ఆదేశించారు. ఏరోజు కారోజు వచ్చిన దరఖాస్తులను ఎక్సల్ ఫార్మాట్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీఓ రాజు, మున్సిపల్ కమీషనర్ సమయ్య, ప్రత్యేకాధికారి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా ఇంటర్ విద్యాధికారి



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జి జగన్మోహన్‌రెడ్డి బుధవారం రోజున ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అధ్యాపకుల, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించి, విద్యార్థుల కనీస సౌకర్యాల గురించి ఆరా తీశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 28 నుండి మార్చి 14వరకు జరిగే వార్షిక పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని, సమయాన్ని వృధా చేసుకోకుండా రోజు వారి ప్రణాళిక సిద్ధం చేసుకొని పఠనం సాగించాలని, ఉత్తమ ఫలితాల సాధనలో కళాశాల అధ్యాపకులకు విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి తగిన సూచనలు, సలహాలు చేశారు. ఇందులో కళశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, అధ్యాపకులు జనార్ధన్, గోవర్ధన్‌రెడ్డి, రవికుమార్, మహేందర్, శ్రీనివాస్, కృష్ణమోహన్, అనిత, మమత, ఏఓ సుధాకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీఓ కరీంనగర్ పట్టణ నూతన కమిటీ నియామకం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణ నూతన టీఎన్జీవో కమిటీ నియామకం జరిగినట్లు టీఎన్జీవో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌లు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. అందులో టీఎన్జీవో కరీంనగర్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా వెలిచాల సుమంత్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలియజేశారు. టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ నూతనంగా ఎన్నికైన పట్టణ టీఎన్జీవో కమిటీ సభ్యులను సన్మానించారు.

## ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

**- పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్యామ ప్రసాద్‌లాల్**



**ఎలిగేడు,ప్రభాతవార్త :** ప్రజాపాలన గ్రామసభలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎలిగేడు మండలం బురహాన్‌మియాపేట నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్యారెంటీ పథకాలతో పాటు ప్రజల సమస్యలపై వచ్చే దరఖాస్తులు కూడా తీసుకోవాలన్నారు. రేషన్‌కార్డుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి దరఖాస్తుదారునికి రసీదు ఇవ్వాలన్నారు. దరఖాస్తుదారులు ఏ పథకాలను దరఖాస్తు చేసుకున్నారో రసీదులో ట్రిక్కులు పెట్టాలని తెలిపారు. జనవరి 6 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారని ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామకార్యదర్శులు, ఆశాలు, ప్రజలు పాల్గొన్నారు.

## కెడిసిసి బ్యాంక్ అందించే ఋణాలను సద్వినియోగం చేసుకోవాలి






**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ప్రభాతవార్త:** కెడిసిసిబి ద్వారా ఆందించే ఋణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం(డిఎల్టిసి)లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ సాగు కొరకు ఇస్తున్న టర్మ్ లోన్‌ను, అంతర్ పంటలకు కెడిసిసిబి ద్వారా ఇస్తున్న ఋణము పంట సాగు చేయు రైతులు సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరమునకు గాను ఉద్యనవన పంటలు, వర్కింగ్ క్యాపిటల్, పాడి పశువులు, చేపల పెంపకం, పౌల్ట్రీలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను ఉమ్మడి జిల్లాకు ప్రతిపాధించి, రాష్ట్రస్థాయి సాంకేతిక సమావేశమునకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిఎం జయప్రకాష్, కేడీసీసీ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సత్యనారాయణ, కరీంనగర్, జగిత్యాల జిల్లాల ఎల్డిఎంలు ఆంజనేయులు, వెంకట్ రెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్లా జిల్లాల వ్యవసాయాధికారులు శ్రీధర్, వి.భాస్కర్, పశువైద్యాధికారి నరేందర్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులు, బ్యాంకు మేనేజర్లు, రైతులు పాల్గొన్నారు.

## వేతన సవరణ చర్చలు వెంటనే ప్రారంభించాలని ఎల్ఐసీ ఉద్యోగుల నిరసన

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** వేతన సవరణ చర్చలు వెంటనే ప్రారంభించాలని, నూతన పెన్షన్ స్కీం కవరు అవుతున్న ఉద్యోగులకు యాజమాన్యం చెల్లించే కంట్రిబ్యూషన్ 10 నుండి 14 శాతానికి పెంచాలంటూ బుధవారం రోజున భోజన విరామ మద్యాహ్న సమయంలో హుస్నాబాద్ ఎల్ఐసీ ఆఫీసర్లు, ఉద్యోగులు జాయింట్ ఫ్రంట్ ఐక్యత ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల డిమాండ్‌లో భాగంగా అన్ని క్యాడర్లలో రిక్రూట్‌మెంట్ చేపట్టాలని, ఉద్యోగుల, అధికారుల వివిధ అంశాలపై ఎల్ఐసీ యాజమాన్యం అవలంభిస్తున్న వైఖరిని ఎండగడుతూ వ్యతిరేకించారు. బ్రాంచ్ మేనేజర్ కే రవీందర్, క్లాస్‌వన్ ఆఫీసర్ బి రవీందర్, ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి సదాశివరెడ్డి, రాజేష్, ప్రేమ్‌కుమార్, కిషన్, రాములు, వికాస అధికారులు సాయి, వీరన్న, ఎల్ఐసీ జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.



## గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణలో పాల్గొన్న డిపిఓ చంద్రమౌళి

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని మడక గ్రామంలో ఆరు గ్యారంటీల అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీల అమలుకు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అదే విధంగా ప్రతి ఒక్కరు దరఖాస్తు తప్పనిసరి పెట్టుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో వాజీద్, ఎంపిటిసి పద్మావతి ఇంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య, వార్డు సభ్యులు గోశిక రాజేశం, నోముల మాధవ రెడ్డి, సాగర్ రెడ్డి, మహిళలు, అధికారులు పాల్గొన్నారు.



# జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌పై సుపారి హత్యకు ప్లాన్

**ఇదేనా ప్రజాపాలన... హత్యకు పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలి.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావుపై షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు పట్టణంలో బుధవారం సుపారీ హత్యకు కాంగ్రెస్ నాయకుడు పొనగంటి మల్లయ్య, శ్యాంసుందర్‌రెడ్డి అనే వ్యక్తితో ప్లాన్ వేసారని హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావుపై హత్యయ త్నానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొత్తూరు పోలీస్ స్టేషన్‌లో హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లను పొనగంటి మల్లయ్య తీసుకువచ్చి ఒక రిసార్ట్‌లో దాచారని, వారిపై శారీరకంగా, మానసికంగా హింసలకు గురిచేస్తున్నారని తెలిసి ఇక్కడికి వచ్చిన చైర్మన్‌పై వేరొక వ్యక్తితో హత్యయత్నానికి పాల్పడడం సరికాదన్నారు. రిసార్ట్‌లో దాచిపెట్టిన కొంతమంది కౌన్సిలర్లు తమను నిర్బంధించి చిత్రహింసలకు గురిచేస్తున్నారని చెప్పడంతో వారిని వెతుకుంటూ వచ్చిన వారిపై పొనగంటి మల్లయ్య వర్గీయులు చంపే ప్రయత్నం చేసారని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ప్రజాపాలన చేస్తామంటూ చెబుతూ.. మరోవైపు హత్య రాజకీయాలకు పాల్పడుతన్నారని అన్నారు. హత్యాయత్నానికి పాల్పడిన వారిని వెంటనే అదుపులోకి తీసుకుని శిక్షించాలని లేనియెడల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌తో భారీ ఆందోళనకు దిగుతామని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు.

హుజూరాబాద్ వార్త



## ప్రజాపాలనకు 1603 దరఖాస్తులు..

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని కిష్టంపేట, లస్మక్కపల్లి, కోర్కల్, కొండపాక గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన కు 1603 దరఖాస్తులు వచ్చినట్లు మండల తహశీల్దార్ తిరుమల రావు, మండల అభివృద్ధి అధికారి కె. శ్రీనివాస్ లు తెలిపారు. ఆరు గ్యారంటీలలో భాగంగా కోర్కల్, లస్మక్కపల్లి గ్రామాల్లో మండల అభివృద్ధి అధికారి కె. శ్రీనివాస్ సారధ్యంలో ఆయా గ్రామాల సర్పంచులు మ(రి వరలక్ష్మి స్వామి, విజయ లక్ష్మణ అధ్యక్షతన ప్రజాపాలనను నిర్వహించగా కోర్కల్ లో 520, లస్మక్కపల్లి 220, లస్మక్కపల్లిలో తెలుపు రేషన్‌కార్డులతో కలుపుకొని 220 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అదే విధంగా కిష్టంపేట, కొండపాక గ్రామాల్లో తహశీల్దార్ తిరుమల్ రావు సారధ్యంలో ఆయా గ్రామాల సర్పంచులు బండారి ముత్తయ్య, అరుంధతి అధ్యక్షతన జరిగిన సభల్లో తెలుపు రేషన్ కార్డులతో కలుపుకుని 287, అదే విధంగా కొండపాకలో 576 దరఖాస్తులు వచ్చినట్లు వారు తెలిపారు. కాగా కోర్కల్ గ్రామంలో జరిగిన ప్రజాపాలన ను మండల ప్రత్యేకాధికారి మహేశ్వర్ సందర్శించి పలు దరఖాస్తులను పరిశీలించినట్లు తెలిపారు.

## బిఎస్‌పి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు..

జమ్మికుంట, ప్రభాత వార్త:



బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహతల్లి, మహనీయురాలు, చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. బిఎస్‌పి జిల్లా మహిళ కన్వీనర్ మిడిదొడ్డి స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జీ వాసాల రామస్వామి మాట్లాడుతూ.... బిఎస్‌పి, ఆర్ఎస్‌పి నాయకత్వంలో మహాతల్లి ఆశయ సాధన కోసం అంతరాలు లేని సమ సమాజ నిర్మాణం కోసం మా శక్తినంతా దారపోస్తామని, అందరూ ఈ మహనీయులను ఆదర్శంగా తీసుకుని వారు చూపినా బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య, బిఎస్‌పి నాయకులు ఎం. మొగిలయ్య, కొంగల కుమార్ యాదవ్, పంజాల దిలీప్ గౌడ్, ప్రవీణ్, రమేష్, మహేష్, శ్రీనివాస్, మొలుగూరి శ్రీనివాస్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

**హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్**

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కాంగ్రెస్ 6 గ్యారంటీలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. ఆయన బుధవారం వావిలాల గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక మండల నూతన ఎస్ఐగా వంశీకృష్ణ బాధ్యతలు స్వీకరణ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా వంశీకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన మహమ్మద్ ఆసిఫ్ కరీంనగర్ విఆర్ కు బదిలీ కాగా కరీంనగర్ టాస్క్ ఫోర్స్ లో విధులు నిర్వర్తిస్తున్న వంశీ కృష్ణ ను సిపి అభిషేక్ మహంతి సాధారణ బదిలీలలో భాగంగా వీణవంక కు బదిలీ చేసినట్లు తెలిసింది.

## బావుపేట రైల్వే గేట్ రెండు రోజులు మూసివేత..

కమలాపూర్, ప్రభాత వార్త:

ఎల్కతుర్తి మండలం బావుపేట వద్ద రైల్వే గేట్ కమలాపూర్ నుండి బావుపేట కు వెళ్ళే మార్గ మధ్యలో ఉన్న గేట్ నెంబర్ 9ఈ గురువారం నుండి శుక్రవారం వరకు మూడో లైన్ పనుల నిమిత్తం మూసివేస్తున్నట్లు సీనియర్ సెక్షన్ ఇంజనీర్ తెలిపారు. కావున కమలాపూర్ నుండి బావుపేట మీదుగా హన్మకొండకు వెళ్ళే ప్రయాణికులు గమనించి ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్ళాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నుండి యాధావిధిగా గేటు తెరుస్తామని అన్నారు.



## అయోధ్య శ్రీరాముని వారి అక్షింతలు వితరణ

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలో అయోధ్య నుండి వచ్చినటువంటి అయోధ్య శ్రీరాముని అక్షింతలు వితరణ కార్యక్రమంను శ్రీరామ భక్తులు ప్రారంభించారు. కమలాపూర్ మండల కేంద్రంలో బుధవారం సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చినటువంటి శ్రీరాముని అక్షింతలను శ్రీరామ భక్తులు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం వితరణ కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ రామ భక్తులు అక్షింతలు వితరణ చేశారు. రామ భక్తులు రాముని అక్షింతలను వితరణ చేసేటప్పుడు ప్రజలందరూ మంగళహారతులతో స్వాగతం పలుకుతూ భక్తిశ్రద్ధలతో శ్రీరాముని అక్షింతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతి రెడ్డి, పబ్బు సతీష్, రాజేష్, చరణ్, వెంగల విజయ్, మల్లారెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతివేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం ఘనంగా ఎంఎస్పీ ,ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయుని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతి రావుపూలే భార్య కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని కొనియాడారు. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా నాయకురాలని అన్నారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని మనం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం, సురుగు శ్రీనివాస్, బెజ్జంకి సతీష్, ముల్కల శ్రీనివాస్, మొకినపల్లి సతీష్, తడగొండ విజయ్, మోతె సుధాకర్, ఎనుగుందుల సుమిత్, నక్క సతీష్, చిర్ర లక్ష్మణ్, మీసాల చంద్రన్న, చెవులమద్ది రమేష్, ఒరుగంటి జన్, చొప్పదండి చంద్రయ్య, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ గ్యారెంటీగా పథకాలు అమలు

- దశల వారీగా ఇండ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.




అర్హులందరికీ ప్రభుత్వ ప్రజా పాలన గ్యారెంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. బుధవారం మండలంలోని సుద్దాల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట అమలు చేసే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటుందని, ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 10లక్షలకు పెంపు పథకాలను అమలు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. అభయ హస్తం మిగిలిన గ్యారెంటీ పథకాల అమలుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, గత ప్రభుత్వ విధానాల వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వెనక్కి తగ్గకుండా అర్హులందరికీ గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం కింద మిగిలిన గ్యారెంటీ పథకాల అమలు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ప్రజలంతా తమ దరఖాస్తులు నమోదు చేయాలని, జనవరి 6 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, గ్రామంలో ఉన్న అర్హులైన ప్రతి కుటుంబంచే ప్రజా పాలన కార్యక్రమం కింద గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకునే విధంగా పంచాయతీ కార్యదర్శి బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామంలో రేషన్ కార్డులు లేని వారు ప్రజా పాలన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో రేషన్ కార్డు కోసం దరఖాస్తు సమర్పించాలని, అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని అన్నారు. యాసంగి పంటకు సాగునీటి కొరత రాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని, చివరి ఆయ కట్టు వరకు సాగునీరు అందించే దిశగా కృషి చేస్తామని, అనవసరమైన అపోహలు నమ్మవద్దని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ స్వరూప ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ మోహన్ రెడ్డి, ఎంపిటిసి నిర్మల, ఎంపిడిఓ ఫయాజ్ అలీ, గ్రామ సర్పంచ్ అంజలి అనంత రెడ్డి, ఉప సర్పంచ్ రాజు, ప్రజాప్రతినిధులు, తహశీల్దార్, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

## ప్రజల వద్దకే ప్రజా పాలన నినాదంతో కార్యక్రమం

- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రజా పాలన ద్వారా గ్రామ సభలు నిర్వహించి, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే విధంగా ఎన్నికల సమయంలో సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేయడానికి ప్రజల వద్దకే ప్రజాపాలన అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని 28వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇచ్చిన హామీల ప్రకారం ఆరోగ్య 5లక్షల నుంచి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రెండు హామీలను అమలు పరచడం జరిగిందని, ప్రజా పాలన కార్యక్రమం కింద మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ గృహాల పథకాల కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తులు సమర్పించలేని వారు ఈ నెల 6 లోగా వార్డులో ఉన్న అధికారికి ఇవ్వాలని సూచించారు. వార్డులో అర్హత గల ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకొనే విధంగా సంబంధిత అధికారులుచొరవ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ప్రభుత్వ అధికారులు స్థానిక కౌన్సెలర్లు తూముల సుభాష్ రావు, భూతగడ్డ సంపత్, సుదమల్ల అమరేష్, తూముల శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన పెర్క శ్యాం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సచివాలయంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాం బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పూలమొక్కను అందించి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పెర్క శ్యాం వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని ఐటిఐ గ్రౌండ్స్ వాకర్స్ అసోసియేషన్స్ వారి ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా గెలుపు కోసం కృషి చేసిన వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఐటిఐ గ్రౌండ్‌లో దాదాపు 500 మంది ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయడానికి వస్తారని, అలాగే గ్రౌండ్‌లో ఉన్న సమస్యలను 3, 4 మాసాల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ వారు వాకర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 31లోపు సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఈ నెల 31లోపు సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో ఖరీఫ్ 2022-23 సీజన్‌కు సంబంధించి సిఎంఆర్ రైస్ డెలివరీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రైస్ మిల్లర్లు ఎఫ్‌సిఐకి సిఎంఆర్ రైస్ డెలివరీ చేయడంలో ఎదురయ్యే ఇబ్బందులను చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ బాకీ ఉన్న బియ్యాన్ని జనవరి 31గడువులోగా ఎఫ్‌సిఐకి డెలివరీ చేయాలని ఆదేశించారు. సిఎంఆర్ రైస్ డెలివరీపై మిల్లర్లతో మళ్లీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, లక్ష్యాన్ని చేరుకోని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, రైస్ మిల్లర్లు తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



భారత దేశ మొదటి ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, మహాత్మ జ్యోతి రావు పూలే సతీమణి మాత సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని గోదావరిఖనిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవన్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైన రాజేష్, కాంపల్లి సతీష్, మంతెన లింగయ్యలు హాజరై సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మైన రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు శనిగరపు రామస్వామి, ఇరుగురాల క్రిష్ణయ్య, పోగుల రంగయ్య, గొర్రె నర్సింగ రావు, కలవల రాజేశం, రొడ్డ రాజేందర్ తదితరులున్నారు.

## శ్రీ కట్ట మైసమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ చెరువు సమీపంలో శ్రీ కట్ట మైసమ్మ ఆలయ నిర్మాణానికి పెద్దపల ఇల ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు బుధవారం భూమి పూజ చేశారు. ప్రముఖ దేవాలయం పురోహితులు ఎం.శ్రీనివాస శర్మ వేద మంత్రాల ఉచ్చరణ మధ్య ఈ భూమి పూజ కార్యక్రమాన్ని చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్, బొడ్డుపల్లి తిరుపతి, కుల పెద్ద మనిషి వెంకటేశం, బొడ్డుపల్లి రామ్మూర్తి, గుడికందుల మల్లయ్య, కంది మారయ్య, పవనూరి లక్ష్మయ్య, శాతరాజు శంకర్, బొడ్డుపల్లి మొండయ్య, ముత్తినేని మల్లికార్జున్, గుడికందుల శ్రీనివాస్, ముక్కెర రాయగట్టు, మున్సిపల్‌మాజీ చైర్మన్ ఎల్.రాజయ్య, కౌన్సెలర్లు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, టి.సుభాష్ రావు, తాడూరి శ్రీమాన్, సయ్యద్ మస్రత్, గోపగాని సారయ్య గౌడ్, కొమ్ము శ్రీనివాస్, చందనవేన రాజేందర్, ఈర్ల సురేందర్, విగ్రహ దాత గండు రంగయ్య తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని బతికపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో క్యాస సంజీవ్(37) మృతి చెందినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. బతికపల్లి గ్రామం నుండి జగిత్యాల వెళ్తుండగా బతికపల్లి గ్రామ శివారులో రోడ్డు పైనుండి ద్విచక్ర వాహనం అదుపు తప్పి క్రింద పడటంతో సంజీవ్‌కు తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుని బావమరిది కేతి మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

# గ్యారంటీల అమలు కోసమే ప్రజా పాలన

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసమే ప్రజా పాలన చెపట్టి ఒదని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు మండల పరిధి లోని వెదురుగట్ట గ్రామం లో నిర్వహించిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీక రణలో ఆయన ముఖ్య అథితిగాపాల్గోని మాటా ్లడారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రెవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రెండు గ్యారంటీలను అమలు చేశారని మిగిలిన నాలుగు గ్యారంటీలను అమలు చేసేందుకే ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన చేపట్టిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే 100 రోజులలో ఆరుగ్యారంటీలను నేరువేరుస్తామని అన్నారు. ప్రజల నుండి ప్రజాపాలన కు విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. అవినీతికి తావులేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని గత ప్రభుత్వం అవినీతి మయంతో కూడుకపొయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, సర్పంచ్ పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గోన్నారు.

## సమాజ స్ఫూర్తి ప్రదాత సావిత్రి బాయి పూలే

చొప్పదండి ప్రభాతవార్త:

సమాజానికి సావిత్రిబియి పూలే స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తుందని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల బాలికల కళాశాల పేరెంట్స్ కమిటి చైర్మెన్ సంబోజి శేఖర్ అన్నారు. ఈ మేరకు సావిత్రిబాయి జయంతి సందర్బంగా పెరెంట్స్ కమిటి ఆద్వర్యంలో గురుకుల ఉపాధ్యాయులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వారు పాల్గోని మాట్లాడారు. మహారాష్ట్రలో 1831 జనవరి 3న జన్మించిన సావిత్రిబాయి పూలే చిన్ననాటి నుండి సమాజంపై అవగాహాన పెంచుకుని మహిళ విద్యాభివృద్దికి కృషి చేసిందని అన్నారు. నాడు మహిళలకు సమాజంలో విద్య అవసరం లేదని పురుష ఆదిత్య ప్రపంచంలో ఎన్నో అవమానాలను ఒర్చుకుని భర్త ఆత్మజ్యోతి రావుపూలే సహకారంతో విద్యను నేర్చుకుని మొట్టమొదటిసారిగా మహిళా పాఠశాలను ప్రారంభించిన ఘనత సావిత్రి బాయికి దక్కుతుందని అన్నారు. నేటితరం విద్యార్థులు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ సందర్బంగా పెరెంట్స్ కమిటి ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి శంకర్, ఉపాధ్యాక్షులు విజయ సభ్యులు సత్తయ్య తదితరులు గురుకుల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.



ప్రిన్సిపాల్ స్వాతి మాట్లాడుతూప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పే విషయాలను నేర్చుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. విద్యార్థి దశ నుండి ప్రణాళిక ఏర్పాటు చేసుకునిజీవిత ఆశయాన్ని నేరవేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గురుకుల బోధన బోధన సిబ్బందిపాల్గోన్నారు.

## మూడు గ్రామాలలో ప్రజాపాలన గ్రామ సభలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని ఆరవెల్లి, ఎల్లాపూర్, లింగాపూర్ గ్రామాలలో బుధవారం అధికారులు ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్బంగా సమావేశంలో అధికారులు మాట్లాడుతూ అన్ని పథకాలను ఒకే పామ్‌ను నింపి ఇవ్వాలని, ధరఖాస్తులు నింపే విధానం తెలియని వారికి క్రింది సిబ్బంది సహకరిస్తాని కోరారు. ప్రభుత్వం ఆరు పథకాలు ఆమలు చేసేందుకు ధరఖాస్తులు స్వీరిస్తుందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సురేంధర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఉప్పులంచ లక్ష్మణ్, జమున, ఉప్పు హారిక, ఎంపిటీసీ సభ్యులు మీసాల గంగేశ్వర్, కొత్తపెల్లి రవీంధర్, పూసాల శోభ తిరుపతి, తహసీల్దార్ ఎం.ఏ పారూఖ్, ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేంధర్, ఆర్ఐ శ్రీనివాస్, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతివేడుకలు

కోనరావుపేట,ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో చదువుల తల్లి సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్బంగా ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు ఆర్పించారు. అనంతరం ఆమె ఘనత,విద్యకు చేసిన సేవలను విద్యార్థులకు పలువురు వ్యక్తులు వివరించారు. ఈ కార్య క్రమంలో విద్యాకమిటీ చైర్మన్ విజయ్, హెచ్ఎంలు మంజుల దేవి,రవీందర్,నాయకులు దొబ్బల ప్రవీణ్‌కుమార్,రంజిత్ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో ముంజాల మధుగౌడ్ (అనుశ్రీ బేకరీ) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలలో, అదే విధంగా కస్తూర్బా గాంధీ పాఠశాలలో కేకులు కట్ చేసి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హజరైన డిప్యూటి తహశీల్ధార్ అనిల్ కుమార్, సావిత్రిబాయి జీవిత చరిత్రను తెలియజేశారు. మధు మాట్లాడుతూ.... మహిళలు పురుషునితో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బి. రాజేందర్, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థి నాయకులు మార్క సతీష్ గౌడ్, రాచర్ల నవీన్ కుమార్, కొంపల్లి సతీష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## గురుకులాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

చొప్పదండి ప్రభాతవార్త:



సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాలలో టెండర్లు వేసిన కూరగాయల కోడిగుడ్లు ఇతర బిల్లులను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సైనిక్ పాఠశాల పెరెంట్స్ కమిటి చైర్మెన్ బూత్కురి శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. గత ఐదు నెలల నుండి కూరగాయల కోడిగుడ్లు ఇతర బిల్లులు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో టెండర్లు వేసినవారు ఇప్పటికే కోడిగుడ్లను ఇవ్వడం నిలిపివేశారని అన్నారు.గత క్రిస్మస్ నుండి నేటి వరకు విద్యార్థులకు కోడిగుడ్లు అందుబాటులో లేదన్నారు. మరికొద్ది రోజుల్లో కూరగాయల గుత్తదారులు కూడా నిలుపుదల చేస్తామని అంటున్నారని తెలిపారు. గురకుల సొసైటి ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న గత ఐదు నెలల బిల్లులను చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగహన

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని వైష్ణవి స్కూలులో పెగడపల్లి ఎస్ఐ సతీష్ విద్యార్థులకు సైబర్ నేరాలపై బుధవారం అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాగాళ్ల వలలో పడి మోసపోవద్దన్నారు. బ్యాంక్ ఓటిపీలు ఎవరు పోన్‌లో ఆడిగిన చెప్పవద్దన్నారు. అనూమానస్పద వ్యక్తుల నుండి వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. విద్యార్థులు పోన్‌లకు బానిసలు కావద్దన్నారు. తల్లితండ్రుల ఆశయాలు నేరవేర్చేందుకు ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వేణు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ఓదెల, ప్రభాత వార్త:

భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటి పెద్దపల్లి జిల్లా శాఖకు చెందిన వారు కాళేశ్వరం జోనల్ ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా జడ్‌పిహెచ్ఎస్ ఓదెల పాఠశాలకు చెందిన బండి శోభారాణి, తాళ్ళపల్లి శారదలను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఓదెల మండలానికి చెందిన వివిధ పాఠశాలలోని ఉపాధ్యాయునిలైన టి. లక్ష్మి, సిఆర్‌పి రజిత, వివేక, స్వప్న లను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని జడ్‌పిహెచ్ఎస్ ఓదెల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. పద్మ, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులు, ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు సన్మాన గ్రహీతలను అభినందించారు.



# గొర్రెల మందపై కుక్కల దాడి

**– 15 గొర్రెలు మృతి, 10 గొర్రెలకు గాయాలు**

**– 2లక్షల నష్టం వాటిల్లడంతో ప్రభుత్వం ఆదుకోవాలంటూ కుటుంబ సభ్యుల ఆవేదన**

<u>ముస్తాబాద్, ప్రభాతవార్త.</u>

పోతుగల్ గ్రామంలో గొర్ల మందపై వీధి కుక్కలు దాడి చేయగా, 15 గొర్రెలు మృతి చెందాయి, 10 గొర్రెలకు గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన గంగాల ఐలయ్య అనే గొర్ల కాపరి ఇంటి యాజమాని బుధవారం తెల్లవారు జామున లేచి ఇంటి ముందున్న మంద వైపు చూసే సరికి గొర్ల మందపై వీధి కుక్కలు తీవ్రంగా దాడి చేశాయని అన్నారు. దాడిలో 15 గొర్రెలు మృతి చెందాయని, 10 గొర్రెలకు గాయాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 2లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. గ్రామాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్న గ్రామ పంచాయతీ, సంబంధిత అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గతంలో కూడా కుక్కల దాడి ఘటనలు జరిగాయని స్థానికులు అన్నారు. గతంలో కూడా కుక్కల ఘటనలు జరిగాయని స్థానికులు అన్నారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామాలల్లో కుక్కల దాడులను నివారించే బాధ్యత స్పష్టంగా ఉందని ప్రజలు అంటున్నారు. కటిక పేద కుటుంబంలో



జీవిస్తున్న కుటుంబ సభ్యులు గొర్రెల పెంపకంతో జీవనోపాధిగా జీవనం కొనసాగిస్తున్నారని, ఇలా ఆకస్మాత్తుగా గొర్రెలపై దాడి జరుగగా, 2లక్షల రూపాయల నష్టం వాటిల్లడంతో దిక్కుతోచని స్థితి ఉన్నారని తెలిపారు. గొర్రెల మందపై కుక్కలు భయంకరమైన దాడి జరపడాన్ని చూసిన ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి స్వైర విహారం చేస్తున్న వీధి కుక్కలతో ఇలాంటి ఘటనలు మరో చోట తలెత్తకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. అదేవిధంగా నష్టపోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు, వారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

<u>తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.</u>

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఎస్‌పి పార్టీ, గండి లచ్చపేటలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆమె విగ్రమానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల హక్కులే మానవ హక్కులుగా నినాదించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. రెండు దశాబ్దాల క్రితమే మహిళల విద్య కోసం పాటు పడిన మాతృమూర్తి, తన ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి ప్రజలను విద్య వైపు నడిపిస్తూ ప్రజలను



చైతన్యవంతులుగా తీర్చిదిద్దిన మహిళ సావిత్రా బాయి పూలే అని అన్నారు. సామాజిక సేవ చేసిన గొప్ప మహాత్మురాలు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బల్లెపు ప్రశాంత్, ముదిరాజ్ సంఘం సభ్యులు పడిగె శ్రీనివాస్, జంగటి శ్రీనివాస్, పడిగే నారాయణ, బిపేట మల్లయ్య, బిఎస్‌పి మండల అధ్యక్షులు గుండు ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షులు మునిగే భాస్కర్, ప్రధాన కార్యదర్శి ప్రూణీత్ రెడ్డి, ట్రెజరర్ ఎడ్ల రాజు, గ్రామ అధ్యక్షుడు వేణు, అరుణ్, చందు తదితరులున్నారు.

# లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయం వద్ద బోర్ మోటర్‌ను ప్రారంభించిన సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

<u>తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.</u>

తంగళ్ళపల్లి మండల కేంద్రంఓల శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి దేవాలయం వద్ద బోర్ మోటార్‌ను సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపిపి పడగల మానసలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి దేవాలయం వద్ద మండల పరిషత్ నిధులు 1.90లక్షల రూపాయల వ్యయంతో నూతన బోర్ మోటార్ ను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందని అన్నారు. అలాగే స్వయంబు శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి నూతన దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభమయ్యాని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకారపు అనిత,



ఎంపిటిసి కోడి అంతయ్య, ఉప సర్పంచ్ పెద్దూరు తిరుపతి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణా రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, వైద్య శివ ప్రసాద్, మచ్చ శ్రీనివాస్, మోర లక్ష్మి రాజం, లింగాల భూపతి, రెడ్డి పర్శరాములు, లక్ష్మారెడ్డి, బాలకృష్ణ, జగత్, కందుకూరి రామ గౌడ్, సామల గణేష్, ఇటిక్యాల మహేందర్, మోర రాజు, బండి జగన్, కనకరాజు, అనిల్‌గౌడ్, కోడం సంధ్యారాణి, మోర నిర్మల తదితరులున్నారు.

# ఆది శ్రీను గెలుపుతో మొక్కులు తీర్చుకున్న పార్టీ శ్రేణులు

**వేములవాడ, ప్రభాతవార్త.**ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలవడంతో కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాజన్నకు బుధవారం తలనీలాలు సమర్పించుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు గెలవాలని రాజన్నకు మొక్కు కున్నట్లు వారు తెలిపారు. కోరిక నెరవేరడంతో మొక్కులు తీర్చుకొని స్వామివారి ఆశీస్సులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఎల్లవేళలా ఉండాలని మొక్కుకున్నామని అన్నారు. ఈ సందర్భంగా తనపై అభిమానంతో తలనీలాలు సమర్పించుకున్న నాయకులు, కార్యకర్తలకు ఆది శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**వేములవాడ, ప్రభాతవార్త.**ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. వేములవాడ పట్టణంలోని 17, 19, 20వ వార్డులలో బుధవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నెరవేరుస్తాంమని చెప్పారు. ఈ నెల 6వ తేదీ లోపు ప్రజా పాలన కొనసాగుతుందని, ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, కౌన్సెలర్లు కుమ్మరి శిరీష, బింగి మహేష్ తదితరులున్నారు.




# మహిళా హక్కుల ఉద్యమ కెరటం సావిత్రా బాయి పూలే

**– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

<u>వేములవాడ, ప్రభాతవార్త.</u>





మహిళా హక్కుల ఉద్యమ కెరటం సావిత్రి బాయి పూలే అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని 19వ వార్డులో ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి ప్రభుత్వ విప్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే మన దేశంలో మొట్టమొదటి భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయినీ, రచయిత్రి అని అన్నారు. ఆధునిక భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషి అమోఘమని అన్నారు. తొలితరం మహిళా ఉద్యమకారణి అని, ఆమె యొక్క ఉద్యమ స్ఫూర్తి పోరాట పటిమ ఎప్పటికీ మనందరికీ ఆదర్శమేనని అన్నారు.

# సైబర్ మోసాల పట్ల అప్రమత్తత అవసరం

**– ముత్తారం ఎస్ఐ ఎ.మధుసూదన్ రావు**

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>




సైబర్ మోసాల పట్ల అప్రమత్తత అవసరమని ముత్తారం ఎస్ఐ ఎ.మధుసూదన్ రావు అన్నారు. సైబర్ జాగృతి దివాస్‌ను పురస్కరించుకొని ముత్తారం మండలం దరియాపూర్‌లోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సైబర్ నేరగాళ్ల చేసే మోసం విధానాన్ని విద్యార్థులకు తెలిపారు. అవగాహన ఉండటం ద్వారానే సైబర్ మోసాల భారీన పడకుండా ఉండవచ్చని చెప్పారు. సైబర్ మోసాల్లోని రకాలను, ఆర్థిక, ఆర్థికేతర సైబర్ మోసాలపై తెలియ జేస్తూ, విద్యార్థులు సైబర్ మోసాల బారీన పడకుండా చేయాల్సిన చర్యల గురించి, ఒక వేళ సైబర్ మోసాల బారీన పడితే పోలీసులకు ఫిర్యాదు చేసే విధానంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తోటి వారికి సైబర్ నేరాల భారీన పకుండా ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశాన్ని అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతో పేదలకు మేలు

**– జడ్పిటిసి మంజూల**

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**తంగళ్ళపల్లి మండలంలోని మండేపల్లి, మల్లాపూర్, నేరెళ్ల, కెసిఆర్ నగర్ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో జడ్పిటిసి పుర్మాని మంజూల పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలనతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీలతో ప్రజలు లబ్ధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శివ జ్యోతి, మంజూల, పరుశ రాములు, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాసు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, ఎంపిటిసి బుస్స స్వప్న, నాయకులు హారిక రెడ్డి, శ్రీకాంత్, పరుశ రాములు, చోటు, భరత్ తదితరులున్నారు.



# మత్స్యకారుల కుటుంబాలకు ఇన్సూరెన్స్ డబ్బులు ప్రభుత్వం సకాలంలో అందించాలి

## -జిల్లా డిఎఫ్‌పిఎస్ అధ్యక్షుడు పల్లికొండ ప్రవీణ్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

బాధిత మత్స్యకారుల కుటుంబాలకు ఇన్సూరెన్స్ డబ్బులు ప్రభుత్వం సకాలంలో అందించాలని జిల్లా డిఎఫ్‌పిఎస్ అధ్యక్షుడు పల్లికొండ ప్రవీణ్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆర్‌బి గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన కోరుట్ల నియోజకవర్గ గంగపుత్ర ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేపల వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు మృతి చెందగా బాధిత మత్స్యకారుల కుటుంబాలకు అందవలసిన ఇన్సూరెన్స్ డబ్బులు గత ప్రభుత్వ హాయంలో సకాలంలో అందక ఇబ్బందులు ఎదుర్కొన్నారాని వాటిని ప్రస్తుత ప్రభుత్వం సత్వరమే అందజేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాలలో వెనుకబడిన గంగపు త్రుల సాంప్రదాయ చేపల వృత్తిపై టిఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ అణిచివేతకు పాల్పడి తమ జీవనోపాధిని దెబ్బతీశారాని, కులాల మధ్య చిచ్చుపెట్టి తమపై దాడులకు పురిగొల్పారాని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం తమ సాంప్రదాయ మత్స్యజీవనోపాధి హక్కులకు భంగం కలిగించకుండా తమ హక్కులను రక్షించాలని కోరారు. అలాగే జిల్లాలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం మంజూరు చేయడంతో పాటు పలు సమస్యలపై చర్చించడానికి ఈనె ల21న మెట్‌పల్లి పట్టణంలో కోరుట్ల నియోజకవర్గం గంగపుత్రుల సమావేశం ఏర్పాటు చేయనున్నామని ఇట్టి సమావేశానికి



గంగపుత్రులు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గంగపుత్ర సంఘాల ప్రతినిధులు కంతి హరికుమార్, డైరెక్టర్లు తోకల రాజు, ఎల్ల శ్రీనివాస్, పరె శంకర్, పల్లికొండ భూమేష్, కల్లెడ రాజశేఖర్, ఆర్మూర్ రమేష్, చిట్యాల రాజేందర్, ముత్తయ్య, నక్క శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయోధ్య పూజిత అక్షింతల ఊరేగింపు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



అయోధ్య నుండి వచ్చిన పూజిత అక్షింతల ఊరేగింపు పట్టణంలోని శ్రీ చెన్నకేశవనాథ స్వామి ఆలయం నుండి చైతన్య నగర్ వరకు బుధవారం ఘనంగా జరిగింది. ఇట్టిఊరేగింపులో మహిళలు మంగళహారతులతో, కోలాటాలతో ఆనందోత్సాహాల మధ్య నృత్యాలు చేస్తూ, భజనలు చేస్తూ అక్షింతల వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ తపోవనం ఆశ్రమం నుండి శ్రీవిశోకతీర్థ స్వామి పాల్గొని ప్రసంగించారు. ఇట్టి కార్యక్రమంల శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆద్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పోహార్ తుకారాం, మామిడాల కళ్యాణ్, మర్రి భాస్కర్, ఇల్లెందుల శ్రీనివాస్, వడ్డేపల్లి చిన్నయ్య, అడ్లగట్ల నర్సయ్య, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# కొండ్రికర్ల గ్రామసభలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో జరిగినటువంటి ప్రజాపాలన గ్రామసభలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, కొమొరెడ్డి కరంలు బుధవారం పాల్గొన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ అర్హులందరూ కూడా తమ దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించాలని కోరారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని గత ప్రభుత్వ పాలనలో వ్యవహరించిన విధంగా వ్యవహరించరాదని పేద ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని పాదర్శకంగా పనిచేయాలని తెలిపారు.ఇట్టి అవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులు గతంలో కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని దృష్టిలో పెట్టుకుని విధులు నిర్వర్తించాలని



పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా పారదర్శకంగా పనిచేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్ల కిష్టాగౌడ్, రమేష్‌రెడ్డి, మహిళలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల బిసి సంఘ అధ్యక్షుడిగా రాజేష్‌కుమార్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల బిసి సంఘం అధ్యక్షుడిగా సిరిపురం రాజేష్‌కుమార్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్ని కయ్యా రు.జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మణ్‌భేరి నరేష్ నియమక పత్రంను అంద జేశారు. ఈ మేరకు రాజేష్ ుమార్ మాట్లాడుతూ బిసిల ఐక్యతకు అలాగే సమస్యల పరిష్కారం కోసం నిరం తరం పోరాడుతానని తెలిపారు. ఈ కార్య్ర కమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లా వెంకటేశ్వర్లు, బొమ్మల శంకర్, అధికార ప్రతినిధి రుద్ర ప్రసాద్, మచ్చర్ల సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో పనిచేయాలి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



అధికారులు అంకిత భావంతో పనిచేసినప్పుడే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేదప్రజలకు అందుతాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమొరెడ్డి కరం, జువ్వాడి కృష్ణారావులు తెలిపారు. బుధవారం మండలంలోని కేశాపూర్, కోజన్‌కొత్తూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారిందని గత ప్రభుత్వ హాయంలో పనిచేసినట్లు అధికారులు పనిచేస్తే కుదరదని పారదర్శకంగా పనిచేసి ప్రజలకు మరింత మేలు చేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యం కూడా ప్రజలకు మేలు చేయడమేనని ఈ విషయాన్ని గుర్తించి అధికారులు విధులు నిర్వర్తించాలన్నారు. పేదల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ ద్వారానే పేదలకు మేలు జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజాపాలన ప్రత్యేక అధికారి ఆర్డీఓ రాజేశ్వర్, జడ్పిసీఈఓ రఘువరన్‌లు పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపిడిఒ కట్కంప్రభు, ఎంపిఒ కృపాకర్, సర్పంచ్‌ల సంఘం సాగర్, ఆవుల మహేష్, దాసరి పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు, విద్యావక్త, రచయిత్రి సావిత్రిబాయి పూలే జయతిని పురస్కరించుకుని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని సావిత్రి బాయి పూలే విగ్రహానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం బుధవారం పూలమాల వేశారు. అలాగే బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈమేరకు పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని విద్యావంతులుగా మార్చడానికి కృషి చేసిందని, రచయిత్రిగా విద్యావంతులుగా ఉండి ప్రజాసేవయే కర్తవ్యంగా అందరిని విద్యావంతులుగా చేయాలనే తపనతో సమాజ సేవకు పాడుపడదారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాం గ్రెస్ నాయకులు రాంప్రసాద్, అందె మారుతి, తాండ నర్సయ్య, బర్ల వంశీ, సుంకె ప్రసాద్, రమేష్, పొట్ట ప్రేమ్, బుర్ర మహేందర్, బోనగిరి జలపతి, బండి నాగరాజు, బిసి సంక్షేమ నాయకులు ఆవుల శ్రీకాంత్, మాచర్ల సదానందం, బాలి అజయ్, బొమ్మల శంకర్, కృష్ణమూర్తి, భూమేశ్వర్, దయ్యరఘు,బత్తుల లక్ష్మణ్, నీరటి రాజేందర్, గొరుమంతుల సురేందర్, సోమిడి శ్యామ్, ఆసతి శివ, నేరేళ్ళ జగన్, ప్రమీల, ఎండి సలీం, మాధవి, సరస్వతి, మాధవీలత, ప్రమీల, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ, జువ్వాడి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మాజీ జడ్పిటిసి ఎల్లాల జలపతిరెడ్డి కుమార్తె సామ సుజాత రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా జరిగిన అంతిమయాత్రలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో కలిసి జువ్వాడి కృష్ణారావు బుధవారం పాల్గొని మృతదేహానికి ఘన నివాళులర్పించారు. మృతురాలు సుజాత కుటుంబ సభ్యులకు తమప్రగాడ సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు కాంతం రాజం, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ వడ్డీ రేట్ల పెంపు



తపాలా శాఖ మరో మారు వడ్డీ రేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుందని గోదావరిఖని సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి నుంచి మార్చి 31 వరకు ఈ కొత్త వడ్డీ రేట్లు వర్తించనున్నాయని చెప్పారు. పెరిగిన వడ్డీ రేట్ల ప్రకారం సేవింగ్స్ డిపాజిట్‌పై 4.0శాతం, ఒక సంవత్సరం టైమ్ డిపాజిట్‌పై 6.9 శాతం, రెండు సంవత్సరాల టైమ్ డిపాజిట్‌పై 7.0, మూడు సంవత్సరాల టైమ్ డిపాజిట్‌పై 7.1శాతం, ఐదు సంవత్సరాల టైమ్ డిపాజిట్‌పై 7.5శాతం, ఐదు సంవత్సరాల రికరింగ్ డిపాజిట్‌పై 6.7 శాతం, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్‌పై 8.2శాతం, నెలవారీ ఆదాయ ఖాతా పథకంపై 7.4శాతం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్‌పై 7.7శాతం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకంపై 7.1శాతం, సుకన్య సమృద్ధి ఖాతా పథకంపై 8.2శాతం పెంచిందని తెలిపారు. ప్రజలకు ఆర్థిక చేయూతను అందించేందుకు ఈ పెంపు జరిగిందని, ఈ కొత్త వడ్డీ రేట్లతో గోదావరిఖని, రామగుండం వ్యాప్తంగా తపాలా శాఖ స్పెషల్ క్యాంపెనింగ్ నిర్వహిస్తోందని, కొత్త వడ్డీ రేట్లను ప్రజలకు వర్తింపజేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు దగ్గరనున్న పోస్టాఫీస్‌లో సంప్రదించాలని కోరారు.

# కార్మిక కబడ్డి పోటీలను విజయవంతం చేయండి

## కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి

మంథని - ప్రభాతవార్త

ఈనెల 18నుండి 21వ తేదీలలో నిర్వహించ తలపెట్టిన కార్మిక కబడ్డీ పోటీలను కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని గౌతమి అసంఘటిత కార్మికసంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి కోరారు. బుధవారం మంథని అంబేడ్కర్ చౌరస్తాలో కార్మిక కబడ్డీ పోటీల ఫ్లెక్సీని కార్మికులతో కలసి అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక కబడ్డీపోటీల్లో పాల్గొనే కార్మిక జట్టు రూ. 300 ఎంట్రీ ఫీజు చెల్లించి జట్టుపేరును నమాదు చేసుకోవాలన్నారు. జట్టుపేర్లు నమోదు చేసుకునే వారు 15వ తేదీ సాయంత్రం 5గంటల లోపు చేసుకోవాలని ఈ పోటీల్లో మంథని అసెంబ్లీ నియోజకవర్గంనకు చెందిన కార్మికులు మాత్రమే అర్హులని ఆయన పేర్కొన్నారు. ఈ పోటీల్లో నియోజకవర్గంలోని హమాలీలు,ఆటో యూనియన్ డ్రైవర్లు, రైస్‌మిల్లుల వర్కర్లు, పెట్రోల్ పంపుల్లో పనిచేసేవారితో పాటు ఇతర కార్మిక సోదరులు పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని హమాలి సంఘం కార్యదర్శి రంగు శంకర్, కమిటీ ప్రతినిధులు షరీఫొద్దీన్ , కైశెట్టి సురేష్, బాబు, సిఐటియు నాయకుడు బూడిద గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# మంథని వార్త



# 20మందికి ఉచిత కంటి ఆపరేషన్లు విజయవంతం

మంథని రూరల్ - ప్రభాతవార్త




మంథని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20మందికి లయన్స్‌క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పూదరి దత్తా గౌడ్ ఆధ్వర ్యంలో కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేయించి బుధవారం తిరిగి మంథనికి తీసుకవచ్చారు. ఈ సందర్బంగా దత్తా గౌడ్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20మందికి రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్స లు చేయించటానికి పూర్తిగా సహకరించిన రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచిత రవాణ సౌకర్యంతో పాటు భోజన వసతి కల్పించినట్లు ఆయన తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలి

## - ఎస్సై కిరణ్

మంథని - ప్రభాతవార్త

సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటి పట్ల ప్రతి ఒక్క విద్యార్థి అప్రమత్తంగా ఉండాలని మంథని ఎస్సై కిరణ్ అన్నారు. రామగుండం సీపీ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు మంథని సిఐ సతీష్ సూచనల మేరకు బుధవారం సైబర్ జాగృతి దివాస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని గురుకుల కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాల పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌పోన్‌లకు వచ్చే అనవసర సందేశాలకు స్పందించవద్దని ఆన్‌లైన్ గేములు, లోన్ యాప్‌ల పట్ల విద్యార్థులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వారి తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ఉచితాలు అంటూ వచ్చే మేసేజ్‌లకు స ్పందించి డబ్బులు పోగోట్టుకోవద్దన్నారు. ఉచితాలపైన వచ్చే లింకకులు ఓపెన్ చేయవద్దని ఎక్కువ డబ్బుల ఆశచూపి మోసం చేసే ఆన్‌లైన్ కంపెనీలు ఉన్నాయని వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలనా ్నరు. ఫోటోలు మార్ఫింగ్ చేసే అవకాశాలు ఉన ్నందున ఆడపిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. సోషల్‌మీడియాను ఉపయోగించుకుని తప్పులు చేసేవారు తప్పించుకోలేరన్నారు. డబ్బుల విషయంలో స్కాన్‌చేసే సమయంలో ఆలోచించాలన్నారు. ఆన్‌లైన్ మోసాలకు బలైనవారు సైబర్ క్రైం టోల్ ఫ్రీ 1930 కి ఫోన్‌చేయాలని లేదా 8712267222కు ఫిర్యాదుద చేయయలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పాల్ వెంకట్రాంరెడ్డి, వైస్ ప్రిన్స్‌పాల్ మహేష్, జూనియర్ వైస్ ప్రిన్స్‌పాల్ రాజు, ఎస్సై రాణి వర్మతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# రాత్రికి రాత్రే ఆలయ ముఖద్వారానికి ఎదురుగా గుర్తు తెలియని వ్యక్తులచే గోడ నిర్మాణం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :




పట్టణంలోని త్రిశక్తి ఆలయం తూర్పు ద్వారానికి అడ్డుగా గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రికి రాత్రి గోడను నిర్మించారు. కాగా బుధవారం ఉదయం ఆలయ ముఖద్వారానికి నిర్మించిన గోడను పరిశీలించిన ఆలయ కమిటి అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం, కమిటి సభ్యులు వెంటనే స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ కమీషనర్, సిఐకి సమాచారం అందించారు. కాగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గుడికి అడ్డుగా ఉన్న గోడను తొలగించి విచారణ చేపట్టారు. ఈ మేరకు ఆలయ కమిటి అధ్యక్షుడు రాజారాం మాట్లాడుతూ ఉదయం గుడికి వచ్చే చూసేసరికి అక్రమంగా గోడ నిర్మించి ఉందని పోలీసుల ఆధ్వర్యంలో గోడను తొలగించారాని తెలిపారు. దేవాలయం ముందున్న ఖాళీ స్థలం అన్ని దేవాలయాలకు సంబంధించిందని ఎమ్మెలే ్య, ఊరి పెద్ద మనుషులు, పోలీసులు చొరవ తీసుకుని ఇలాంటి మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం కృషి చేస్తా

## -కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి కోసం అందరి సహకారంతో కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యేడా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. మెట్‌పల్లి మండలంలోని రామరావుపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనం, ఫంక్షన్ హాల్‌ను ఎంపిపి మారు సాయిరెడ్డితో కలిసి బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులుతమ వంతుగా చర్యలు తీసుకోవాలని, అలాగే మౌలిక సదుపాయాల కల్పన కోసం పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ భీమేష్‌రెడ్డి, సర్పంచ్ ఎగుర్ల లక్ష్మి రమేష్, ఉపసర్పంచ్ పుప్పాల ప్రతాప్, ఎంపిటిసి తేలుకంటి శంకరయ్య, చౌలమద్ది సర్పంచ్ గడ్డం లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల్లో చిరునవ్వు కోసమే ప్రజాపాలన

## - ఎంపిపి కొండ శంకర్

మంథని రూరల్ - ప్రభాతవార్త



పేదప్రజల్లో చిరునవ్వు చూడటానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ఆరుగ్యారెంటీ పథకాలకు ధరఖాస్తులు స్వీకరిస్తుందని మంథని ఎంపిపి కొండ శంకర్ అన్నారు. బుధవారం మండని మండలం సూరయ్యపల్లి గ్రామంలో ఆయన ప్రజాపాలనలో ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో టిపిసిసి మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ హోదాలో ప్రస్తుతం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు రూపొందించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయటానికి నేడు ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రజాపాలకు గ్రామాల్లో భారీ స్పందన లభిస్తుందన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారికి ఆరుగ్యారెంటీ పథకాలను అందదించటానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీముని పుష్ప వివిధశాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలి

### - నిరుద్యోగ యువత కోసం గ్రామాల్లో రీడింగ్ రూంల ఏర్పాటు
### - ప్రజాపాలనలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్

**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార యక్రమంలోవచ్చిన ధరఖాస్తులను అధికారులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని నిర్ధేశిత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అమలు చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీలతో పాటు ఇతర సమస్యలపైన ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నామని ధరఖాస్తుల స్వీకరనకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా యంత్రాంగం పరిధిలోని సమస్యలను పరిష్కరించటానికి చిత్తశుద్దితో కృషిచేస్తామన్నారు. అదే విధంగా ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకోవటానికి వచ్చిన వారితో కలెక్టర్ మాట్లాడుతూ వారు ధరఖాస్తు చేసుకుంటున్న వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరఖాస్తులతో పాటు ఏ ఇతర సమస్యలపైన ఎక్కువగా ధరఖాస్తులు చేసుకుంటున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డులకోసం ఎక్కువగా ధరఖాస్తులు వస్తున్నాయని తెలుసుకున్న కలెక్టర్ రేషన్ కార్డుల కోసం ప్రతే ్యక కౌంటర్‌ను ఏర్పాటు చేసి ధరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.



ప్రజాపాలనలో వచ్చిన ప్రతి ధరఖాస్తును స్వీకరించాలని తిరస్కరించటానికి వీలులేదన్నారు. అదేవిధంగా ఎక్లాస్‌పూర్ గ్రామంలోని నిరుద్యోగుల కోసం యువకుల కోసం డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేట్ చేసినవారి కోసం పోటీపరీక్షల్లో పాల్గొనటానికి రీడింగ్ రూంను ఏర్పాటు చేయటానికి ఒక గదిని ఏర్పాటు చేయాలని వాటిలో అవసరమైన పుస్తకాలు, ఇతర సామాగ్రిని అందించటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం, ముఖ్యపరిపాలన అధికారి గంప రవిందర్ తోపాటు రెవెన్యూ వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎండుతున్న మొక్కలు

మొదటి పేజి తురువాయి..

తవ్వుకున్నోళ్లకు తవ్వుకునంతగా, అక్రమార్కులు అడ్డగా ఈ పనులు నిలుస్తున్నాయి. పచ్చదనం, పరిశుభ్రత, కూలీల వలసలను అడ్డుకట్టు వేసేందుకు గ్రామాల్లో ఉపాధి హామీలను ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. అందులో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి, వాటిని ఎప్పటికప్పుడు సంరక్షించడంతో పాటు నీటి పట్టాల్సి ఉంది. అదేవిధంగా ప్రభుత్వ ఖాళీ స్థలాలు, అటవీ ప్రాంతాల్లో కమ్యూనిటీ ప్లాంటేషన్ పనులు చేపట్టింది. కానీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినప్పటికి, ఈజీఎస్ అధికారులు మాత్రం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించకపోవడం, స్థానికంగా ఫిల్డ్ అసిస్టేంట్ లేకపోవడంతో ఉపాధి హామీ పథకం కాస్త నీరుగారిపోతుంది. అందులో భాగంగా కోనరావుపేట మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం పనులను పర్యవేక్షించే వారే కరువయ్యారు. గ్రామ శివారులోని నాగంపేట వద్ద ఉపాధి హమీ పథకంలో భాగంగా చేపట్టిన కమ్యూనిటీ ప్లాంటేషన్ పనులు చేపట్టారు. గత యేడాది ఈ ప్రాంతంలో 25 వేల మొక్కలను నాటారు. అందులో అడవితంగేడు, సీమాతంగేడు, కానుగా మొక్కలను నాటారు. కానీ నాలుగు నెలలుగా వాటికి నీళ్ల పోయకపోవడంతో పూర్తిగా ఎండిపోయాయి. కొన్ని మొక్కలు నాటకుండా వదిలివేయడంతో మొక్కల కవర్లు అక్కడే ఉన్నాయి. వాటికి సంరక్షించడంలో భాగంగా గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లు నీళ్ల పోసినట్టు, వాటితో పాటు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ నీళ్ల పోసినట్లు ఎంబీ రికార్డులు చేసినట్లు సమాచారం. కానీ ఉపాధి కూలీలు మాత్రం అక్కడే ఉన్న చిన్నపాటి కుంట నుంచి తెచ్చి నీళ్ల పోసినట్టు



చెబుతున్నారు. అంతేకాకుండా మొక్కలను వాచ్ అండ్ వార్డు చేసినట్లు పేమేంట్ చేసినట్లు సమాచారం. ట్యాంకర్ల బిల్లులు గ్రామ పంచాయతీలో జమా కాగా, వాటిని ట్రాక్టర్ యజమానులకు పంపిణీ చేయలేదనే సమచారం. అదేవిధంగా అవెన్యూప్లాంటేషన్‌లో భాగంగా కోనరావుపేట గ్రామ శివారు నుంచి ఎరుకుల వారి ఇంటి నుంచి ట్రైబల్ స్కూల్ వరకు నాటిన మొక్కలన్నీ ఎండిపోయాయి. కోనరావుపేట నుంచి నిజామాబాద్ మర్రి చెట్టు వరకు నాటిన 450 మొక్కల్లో కొన్ని చనిపోయాయి. కోనరావుపేట నుంచి ఎగ్లాస్‌పూర్ వరకు నాటిన 400 మొక్కలన్నీ సంరక్షించే వారే కరువయ్యారు. ఎల్లమ్మ గుడి నుంచి వీర్నపల్లి కంచెర్ల ఒడ్డెర కాలనీ వరకు 800 వందల మొక్కలను నాటారు. వాటికి నీళ్ల పోయడం మరిచిపోవడంతో ఎండిపోతున్నాయి. ప్రతి నెలకు నాలుగు సార్లు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీళ్ల పోయాల్సి ఉంది. కానీ వాటిని మరిచిపోవడం, క్షేత్రస్థాయిలో నీళ్ల పోసినట్లు రికార్డులు చేసుకోని, నిధులు స్వాహా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. కాగా



ఇదంతా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం చోద్యం చూస్తున్నారు. దీంతో అక్రమార్కులు నిధులు కాజేసేందుకు ముందుకు వస్తున్నారు. అంతేకాకుండా ఇప్పటి కూడా ఉపాధి హామీ పనులు నిర్వహించకపోవడం, క్షేత్రస్థాయిలో పనుల పర్యవేక్షించాల్సిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించకపోవడం పై పలు అనుమానాలు కలుగుతున్నాయి. ఫీల్డ్ అసిస్టెంట్ ఉంటే నిధులు కాజేసేందుకు ఆవకాశం ఉండదనే అనుమానంతో నియమాకం చేపట్టడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పందించి, ఈజీఎస్ నిధులు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోని, కూలీలకు ఉపాధిహామీ పనులు ప్రారంభం చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, ఉపాధి కూలీలు కోరుతున్నారు.

# నేడు మంథని నియోజకవర్గానికి రానున్న మంత్రి శ్రీధర్‌బాబు



**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నేడు గురువారం మంథని నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం నియోజకవర్గంలోని కాటారం మండలంలో పర్యటించే మంత్రి శ్రీధర్‌బాబుకు కాటారం మండల గంగారం ఎక్స్ రోడ్ నుండి గారెపల్లి చౌరస్తావరకు బైక్‌ర్యాలీ ని కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వహించనున్నారు. అదేవిధంగా కాటారం సెంటర్‌లో రోడ్‌షోలో మంత్రి పాల్గొంటారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున మం త్రి శ్రీధర్‌బాబుకు స్వాగతం పలుకటానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

# నిషేదాజ్ఞల కొనసాగింపు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై నిషేదాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ తెలిపారు. ఈ నెల 01 నుంచి ఫిబ్రవరి 01 వరకు ఈ నిషేదాజ్ఞలు కొనసాగుతాయని సిపి తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడగించబడే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. ఐపిసి 188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.


వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్,
కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్,
హుజూరాబాద్ రూరల్, సైదాపుర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364


# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**తిమ్మాపూర్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో ప్రజా పాలన సందర్బంగా స్వీకరిస్తున్న దరఖాస్తుల కౌంటర్లను అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా మండల టీం అదికారులు కౌంటర్లలో కూర్చొని ప్రజలకు ఈ సంక్షేమ కార్యక్రమం పైన అవగాహన కల్పించి ఎటువంటి తప్పులు దొరలకుండా కుటుంబానికి ఒక దరఖాస్తు చొప్పున వారికి అర్హత ఉన్న పథకాన్ని రాసుకునేల అవగాహన కల్పించాలని అన్ని కౌంటర్లలో దరఖాస్తులు స్వీకరించాలని ఎక్కడ కూడ ఎటువంటి పొరపాట్లకు తావివ్వద్దని ఆదేశాలు జారీ చేశారు. త్వరలో ప్రత్యేక సాఫ్ట్వేరు వస్తుందని అందులో నమోద్ చేయడం జరుగుతుందని, అందరూ కూడా ప్రజలందరికి జవాబుదారీగా పనిచేయాల్సి అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దన్నమనేని శోభా నర్సింగరావు, ఉప సర్పంచ్, ప్రత్యేక అధికారి జయశంకర్, తహాసీల్దార్ కనకయ్య, ఎంపీఓ కిరణ్‌కుమార్, వైద్యసిబ్బంది, సీఆర్పీ తదితరులు పాల్గొన్నారు.

